



# విజయభాను






విశాఖపట్నం, గురువారం 31-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 121 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## మహాత్మా గాంధీకి ప్రముఖుల నివాళి





దిల్లీ: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి రాజ్‌ఘాట్ వద్ద ప్రముఖులు నివాళులర్పించారు.
రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తదితరులు మహాత్మునికి అంజలి ఘటించారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన అమెరికా కాన్సులేట్


### మహాత్మా గాంధీ కలలు నిజం చేయాలి
### అవినీతి రహిత రాష్ట్రానికై పోరాడుదాం
### ప్రత్యేక హోదా సాధిద్దాం
### మహాత్మా గాంధీకి జగన్ ఘన నివాళి



హైదరాబాద్ : ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అమెరికన్ కాన్సులెట్ అధికారి క్యాథరిన్ బి హడ్డా బుధవారం ఆయన నివాసం లోటస్ పాండ్‌లో కలిశారు.
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి, క్యాథరిన్ లోటస్ పాండ్‌లోనే గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ మాజీ ఎంపీ పీ మిధున్ రెడ్డి, పార్టీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

### విభజన నష్టాల నుంచి కోలుకుని

## అభివృద్ధిపథంలో రాష్ట్రం



- అవినీతి రహిత పాలనే ధ్యేయం
- ఇబ్బందులున్నా సంక్షేమం కొనసాగిస్తున్నాం
- నదుల అనుసంధానంతో నీటి కొరతను అధిగమించాం
- ఏపీ అసెంబ్లీలో గవర్నర్ నరసింహన్ ప్రసంగం

అమరావతి: రాష్ట్రం విభజన నష్టాల నుంచి కోలుకుని అభివృద్ధి పథంలో పయనిస్తోందని గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ అన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. నాలుగున్నరేళ్లలో విభజన హామీలతో పాటు ప్రత్యేక హోదా అమలు కాలేదని చెప్పారు. అవినీతి రహిత పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 11శాతం వృద్ధిరేటు నమోదు చేశామని చెప్పారు. అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధ్యమైందని.. అనేక రంగాల్లో ఇప్పటికే సంతృప్తి స్థాయిని సాధించామని గవర్నర్ వివరించారు.

### ఆ నిధులు వెనక్కి తీసుకోవడం ఊహించని పరిణామం

పొరుగు రాష్ట్రాలతో పోటీపడే స్థాయికి ఏపీ చేరే వరకూ కేంద్రం చేయూత అవసరమని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాలకు కేంద్రం ఇచ్చిన రూ.350 కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం ఊహించని పరిణామమని తరువాయి 2లో..

## పెద్ద నోట్ల రద్దు వల్ల యువతకు అందుబాటులో ఇళ్లు

సూరత్ : సొంతింటి కోసం యువత కనే కలలు పెద్ద నోట్ల రద్దు వల్ల సాకారమవుతున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేయడం వల్ల ఇళ్ల ధరలు తగ్గాయన్నారు. తాను ఇప్పటి వరకు చేసిన పనులను గత ప్రభుత్వాలు చేయాలంటే, వారికి మరో పాతికేళ్లు పట్టి ఉండేదన్నారు. తరువాయి 2లో..

## లోక్‌పాల్, లోకాయుక్త నియామకాల్లో జాప్యం తగదు

### అన్నా హజారే నిరాహార దీక్ష

దిల్లీ: సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే మరోసారి నిరాహార దీక్షకు దిగారు. లోక్‌పాల్, లోకాయుక్త నియామకాల్లో జాప్యాన్ని నిరసిస్తూ బుధవారం ఉదయం మహారాష్ట్రలోని ఆయన స్వగ్రామం రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేపట్టారు. లోక్‌పాల్ బిల్లు 2013లోనే పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. కానీ ఇంత వరకూ లోక్‌పాల్, తరువాయి 2లో..



## అన్ని సేవలూ ఆన్ లైన్ చేశాం




### ఇకపై షోరూమ్‌లోనే రిజిస్ట్రేషన్
### ఒకే రాష్ట్రం.. ఒకే సిరీస్
### కొత్త వాహనాలకు 39 సిరీస్
### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి: రవాణా శాఖలో సేవలన్నీ ప్రజలకి అందుబాటులో తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు 2016లో ఆదేశించారని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఏపీలో వాహనాల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం ఏకీకృత విధానం తీసుకొచ్చింది. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ కేవలం 59 రోజుల్లో అన్ని సేవలు ఆన్ లైన్ చేశామన్నారు. గతంలో పర్మినెంట్ నెంబర్ రావడానికి 70 రోజులు పట్టేదని.. ఇప్పుడు షోరూమ్ లోనే రిజిస్ట్రేషన్ చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త వాహనాలకు తరువాయి 2లో..

## మావోయిస్టుల పోరు... పోలీసు తుపాకీ జోరు

### దద్దరిల్లిన అటవీ ప్రాంతం..
### రెండు బస్సులు దహనం.. నలుగురు నక్సల్స్ మృతి..
### విస్తృత గాలింపుల్లో ఆయుధాలు లభ్యం

వార్త 2వ పేజీలో..






# నిరంకుశ పాలన నిరసించండి

## వైయస్సాఆర్ రాష్ట్ర నేత బొత్స



విజయనగరం: ముఖ్యమంత్రి వ్యవస్థలన్నిటిని నాశనం చేస్తూ అవినీతి పాలన,శాంతి భద్రలకు విఘాతం కలిగిస్తూ నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ తీవ్రంగా విమర్శించారు. ప్రదీప్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మరో రెండునెలల్లో సాధారణ ఎన్నికలు జరుగనుండగా అమలు కానీ హామీలు, వరాలు ప్రకటిస్తూ ప్రజలను మరోమారు మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించ లేని పరిస్థితిలో ఉందని, ఆర్ధికశాఖ ఆమోదం లేకుండా ముఖ్యమంత్రి పలుపనులకు శంఖుస్థాపనలు చేస్తున్నారని బొత్స సత్యనారాయణ ఆరోపించారు.నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల పాలనలో చంద్రబాబు నాయుడు దోపిడి చేసి రాష్ట్రాన్ని రెండు లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి నెట్టి వేసారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.సంక్షేమ ముఖ్య మంత్రిగా పేరొందిన దివంగత డా॥ వై.యస్.రాజశేఖరరెడ్డి ఆశయాలకనుగుణంగా వైయస్ జగన్ మోహన్‌రెడ్డి తయారు చేసిన నవరత్నాల సంక్షేమ కార్యక్రమాలను చంద్రబాబు కాఫీ కొడుతున్నారని సత్తిబాబు అసహనం వ్యక్తం చేశారు.2019 ఎన్నికలలో దొడ్డి దారిన తిరిగి అధికారంలోకి రావాలని చంద్రబాబునాయుడు కుయుక్తులు పన్నుతున్నారని దీనిని వైసిపి అడ్డుకుంటుందన్నారు. సర్వేలు పేరిట దేశం నేతలు యువకులతో సర్వేలు నిర్వహించి ఇంటింటికి వెళ్లి మహిళలతో అసభ్యంగా మాట్లాడడం ఓటరు యొక్క ఆధార్‌కార్డు, చిరునామాలు సేకరించి ఆన్‌లైన్‌లో ఆయా ఏజెన్సీల ద్వారా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ సానుభూతి పరుల ఓట్లను తొలిగిస్తున్నారని ఇటువంటి సంఘటనలు ప్రజలు అడ్డుకొంటు అధికారులకు పిర్యాదులు చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. జిల్లాకు చెందిన మంత్రి సుజయకృష్ణరంగారావు సర్వేలను సమర్ధించడం దానికి ఆ పోలీసు అధికారులు తలూపుతున్నారని ఇటువంటి చర్యలు రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని సత్యనారాయణ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించ వలసిన బాధ్యత అధికారులు పైన రాజకీయ పక్షాలపై ఉందని ఆయన అన్నారు. బోగస్ సర్వేలను అడ్డుకుంటున్న వైసిపి నాయకులపై పోలీసులు కేసులు బనాయించడం తగదన్నారు.డిజిపి, డిఐజి పోలీసు ఉన్నతాధికారులు ఈ విషయంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకుని సర్వేల పేరిట మహిళలను అసభ్యకరంగా మాట్లాడం , ఆధార్, చిరు నామాలు ఫోను నెంబర్లు వంటివి తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అక్రమ ఓట్ల తొలిగింపులు ఫలితంగా తెలంగాణా ఎన్నికలలో దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల కమీషన్ క్షమాపణలు చెప్పిన విషయం సత్తిబాబు గుర్తుచేశారు.సమావేశంలో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు పి.రాజన్నదొర, పుష్ప శ్రీవాణి, ఎమ్.ఎల్.సి.కోలగట్ల వీరభద్రస్వామి, మాజీ ఎమ్మెల్యేలు బొత్స అప్పల నరసయ్య, బడ్డుకొండ అప్పలనాయుడు, జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు(చినశ్రీను), పార్లీమెంటు సమన్వయకర్తలు బెల్లాన చంద్రశేఖర్, పరీక్షిత్‌రాజు, డిసిఎం.ఎస్ చైర్మన్ రమణరాజు, నియోజకవర్గాల కన్వీనర్లు శంభంగి చినఅప్పనలనాయుడు, కడుబండి శ్రీని వాసరావు, అలజంగి జోగారావు, పార్టీనాయకుల నెక్కలి నాయుడుబాబు, వాకాడ నాగేశ్వరరావు, జమ్మాన ప్రసన్నకుమార్, గర్బాపు ఉదయభాను, పి.జైహింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందు ధర్మ పరిరక్షణ ట్రస్ట్ సమన్వయకర్తగా కొరుపోలు వెంకటరావు

## విశాఖ డివిజన్ ట్రస్ట్ సభ్యునిగా నియామకం



**కొరుపోలు వెంకట రావుకు ఉత్వర్వులు అందజేస్తున్న ఆంజనేయ ప్రసాద్, చెరువు రామకోటయ్య**

విశాఖపట్నం : హిందు ధర్మ పరిరక్షణ ట్రస్ట్ విశాఖ డివిజన్ సమన్వయకర్తగా శ్రీ కనక మహా లక్ష్మి దేవస్థానం ఉద్యోగి కొరు పోలు వెంకట రావు నియామక మయ్యారు. ఇటీవల హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ ఆంజనేయ ప్రసాద్ ఉత్తర్వులు అందించారు. దేవా దాయ శాఖ ముఖ్య సలహదారు చెరువు రామకోటయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాదాయ శాఖకు అనుబంధంగా హిందు ధర్మ పరిరక్షణ ట్రస్ట్ పనిచేస్తోంది. దేవాలయాలలో ఆధ్మాతిక కార్య క్రమాలు నిర్వహణ, పర్యవేక్షణ జరుపుతోంది. ఈ సందర్భంగా కొరుపోలు వెంకటరావును పలు దేవాలయాల సిబ్బంది అభినందించారు. కనక మహాలక్ష్మి దేవస్థానం ఉద్యోగిగా పనిచేస్తున్న కొరుపోలు వెంకట రావు గతంలో శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి స్థలపురాణం పుస్తక రూపంలో, అమ్మవారిపై 1116 పద సంకీర్తనలు అన్నమయ్య సంప్రదాయంలో రచించారు.

### అమరవీరుల, స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్ధం

# రెండు నిమిషాల మౌనం పాటింపు

విశాఖపట్నం : భారత దేశ స్వాతంత్ర్య సాధనకు అసువులు బాసిన అమరవీరులు, స్వాతంత్ర్య సమర యోధుల సంస్మరణార్ధం జివియంసి కాన్ఫరెన్స్ హాలులో బుధవారం రెండు నిమిషాలు మౌనం పాటించారు. స్వాతంత్ర్య సాధనకు అశువులు బాసి ప్రాణా లర్పించిన వారి జ్ఞాపకార్ధం ప్రతి సంవత్సరం జనవరి 30వ తేదిన ఉదయం 11 గంటలకు రెండు నిమిషాలు మౌనం పాటించడం ద్వారా వారి సేవలను సంస్కరించుకోవడం ఆనవాయితీ.జివియంసి కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఉదయం 11 గంటలకు అదనపు కమిషనర్లు జివివియస్ మూర్తి, టి.సకలారెడ్డి, చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్‌లతో బాటు అందరు సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటింటి నివాళులర్పించారు.

# విధులకు గైర్హాజరైన ఉద్యోగుల ఛార్జి మెమో జారీ

## అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి

విశాఖపట్నం : జివియంసి లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి.గురుకృష్ణ, బి.రాజాలు విధులకు గైర్హాజరైనందున ఛార్జి మెమో జారీ చేసినట్లు అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి ఒక ప్రకటనలో పేర్కోన్నారు.జి.గురుకృష్ణ మే నెల 2007 నుండి, బి.రాజా సెప్టెంబరు 2012 నుండి విధులకు గైర్హాజరైనందున సి.సి.ఏ రూల్స్ - 1996 ప్రకారం ఛార్జి మెమో ను సర్వీసులో ఉండగా వారిచ్చిన చిరునామాకు పంపించగా ఆ చిరునామాలో వారు నివాసం లేనట్లు తిరిగి రిజిస్టర్డ్ ఉత్తరాలను జివియంసికి పోస్టల్ సిబ్బంది అందజేశారు. చిరునామా లేని కారణంగా, సదరు ఛార్జి మెమో ను బట్వాడా చేసి, విచారణాధికారి ముందు హాజరు కావలసినదిగా కోరుటకు, అతనిపై మోపిన అభియోగములకు వివరణ కోరుటకు అవకాశం లేనందున బి.రాజా, జూనియర్ అసిస్టెంట్, జి.గురుకృష్ణ ను ప్రభుత్వ ఉత్తర్వులు 260 బిఎడ్ తే 4.9.2003 ప్రకారం విధుల నుండి ఎందుకు తోలగించరాదో వివరణ ఇవ్వవలసినదిగా ఈ ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయడమైనది. ప్రకటన వెలువడిన 15 రోజులలో ఆతనిపై జారీ చేయబడ్డ ఛార్జ్ మెమోలు వివరణ ఇవ్వని ఎడల, సదరు ఉద్యోగికి ఈ కార్యాలయం నందు బాధ్యతలు నిర్వర్తించుటకు అయిష్టమని భావించి పైన తెలిపిన విధంగా తదుపరి చర్య గైకొనబడునని తెలియజేయడమైనదని అదనపు కమిషనర్ (జనరల్) ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం అన్ని వార్డుల్లో బుధవారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. ఇదే తరహాలో శ్రీహరిపురం గుల్లల పాలెం వాణిజ్య సముదాయం లో మహాత్మా గాంధీ విగ్రహానికి పశ్చిమ నియోజక వర్గ జనసేన నాయకులు పివి సురేష్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేదవాడికి సాయం చేసేవాడు దేవుని దృష్టిలో గొప్పవాడని మహాత్మాగాంధీ చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకొని ఈరోజు చాట్ బుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ఎంతోమంది పేదవాళ్లకు విద్యార్థులకు ఆపదలో ఉన్న వారికి అండగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చాటు బుల్ ట్రస్ట్ యువకులు మరియు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యాలయంలో

## గాంధీకి ఘననివాళి



అనకాపల్లి : పట్టణంలో స్థానిక రింగురోడ్డు వైసిపి కార్యాలయంలో బుధవారం జాతిపిత మహాత్మ గాంధీ 70వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి వైసిపి నాయకులు ఘన నివాళులర్పించారు. వైఎస్సార్ సిపి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ అమర్‌నాధ్ సూచనలు మేరకు గాంధీజీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పలకా రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాలమరశెట్టి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పనులు ప్రారంభించిన పి.యం.ఏ.వై

## -ఎన్.టి.ఆర్ నగర్ గృహనిర్మాణాలను వేగవంతం చేయండి

### - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : జివియంసి పరిధిలో నిర్మాణంలో నున్న పి.యం.ఏ.వై - ఎన్‌టిఆర్ నగర్ గృహాలకు బుధవారం కమిషనర్ హరినారాయణన్ పరిశిలించారు. తలారిపాలెంలో నిర్మితమవు తున్న గృహ కాంప్లెక్స్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివాదంలో నున్న స్థలాలలో పనులు చేపట్ట వద్దని వివాదాలు, కోర్టు వ్యాజ్యాలు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు.

ధృడమైన, అందమైన గృహాలు : ఒక్కో గృహం 430 చదరపు అడుగుల స్థలంలో హాలు, కిచెన్, టాయిలెట్, రెండు బెడ్ రూంలతో ఆధునిక హంగులతో నిర్మాణం చేయడాన్ని అభినందించారు. లబ్దిదారు లకు ఎంతో అనువుగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్మాణదారులు టాటా ప్రాజెక్టు ఇన్‌ఛార్జిలు శ్రీనివాస్ మారియు శ్రీనివాస్‌లను అభినందించారు.అనంతరం ఎల్ అండ్ టి సంస్థ నిర్మించనున్న ట్రై జంక్షన్ స్థలాన్ని పరిశీలించి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఎక్కువ మంది లబ్దిదారులకు అవకాశమ ఇచ్చేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు.తదుపరి బర్మాకాలనీ, బి.సి రోడ్, భానోజీ తోటలలో నిర్మాణంలో నున్న గృహాలను పరిశీలించారు. పర్యటనలో పి.డి యుసిడి డి.శ్రీనివాసన్, టిడ్‌కో డి.ఇ సుధాకర్, డిసిపి ప్రభాకర్, ఏసిపి శ్రీదేవి, టాటా ప్రాజెక్టు ఇన్‌ఛార్జిలు, ఎల్ అండ్ టి ప్రాజెక్టు ఇన్‌చార్జిలు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# విభజన నష్టాల నుంచి కోలుకుని అభివృద్ధి పథంలో రాష్ట్రం

ఆయన అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం అభివృద్ధికి తీవ్ర విఘాతం కలుగుతోందన్నారు. కేంద్రం సహాయ నిరాకరణకు పాల్పడుతూ తోడ్పాటు అందించడం లేదని.. సహకరించకపోయినా ఆదర్శంగా నిలవడం ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని చెప్పారు. సగటున రాష్ట్ర వృద్ధిరేటు 10.66గా ఉందన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద 2014-15 నుంచి 2018-19 వరకు రూ.24,618.39 కోట్లు పంపిణీ చేశామని గవర్నర్ నరసింహన్ చెప్పారు.

***రాష్ట్ర నాయకత్వంతో కష్టాల నుంచి గట్టెక్కాం***

విభజన చట్టంలోని చాలా హామీలను కేంద్రం ఇంకా నెరవేర్చలేదని గవర్నర్ అన్నారు. కేంద్రం నిధులపై రాష్ట్రం సమర్పించిన వినియోగపత్రాలను నీతి ఆయోగ్ ధ్రువీకరించిందని చెప్పారు. ప్రత్యేకహోదా ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన విరోధమన్నారు. ప్రజలు ఆతృతగా ఎదురు చూసినా కేంద్రం ఆర్థికంగా ఆదుకోలేదని, రాష్ట్రం అనేక విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండాపోయిందన్నారు. విభజన కారణంగా ఆర్థిక, ఇతర వనరులపై తీవ్ర ఒత్తిడి ఏర్పడినా.. రాష్ట్ర నాయకత్వం వల్ల కష్టాల నుంచి గట్టెక్కామని చెప్పారు. పింఛన్ల కోసం రూ.14వేల కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశే అని, ఆదరణ పథకం ద్వారా 90 శాతం రాయితీపై పనిముట్లు అందిస్తున్నామని గవర్నర్ తెలిపారు.

***కొత్తగా 32 లక్షల ఎకరాలు సాగులోకి..***

రాష్ట్ర ప్రభుత్వం వయాడక్ట్ విధానం ద్వారా ఆర్థిక పురోగతిని సాధించేందుకు కృషి చేస్తోందని.. నాలుగున్నరేళ్లలో అవినీతి రహిత, పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని నరసింహన్ చెప్పారు. సాగునీటికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చి ఈ నాలుగున్నరేళ్లలో రూ.64,333 కోట్లు ఖర్చు చేసిందని.. దీంతో 32 లక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు రూ.15,585 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2019 చివరి నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. కృష్ణా-గోదావరి నదుల అనుసంధానంతో నీటి కొరతను అధిగమించామని.. పట్టిసీమ ఎత్తిపోతల పథకంతో 263 టీఎంసీల నీటిని డెల్టాకు మళ్లించామన్నారు.

***జాతిపితకు నివాళులర్పించిన సభ్యులు***

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఉభయసభల సభ్యులంతా ఆయనకు నివాళు లర్పించారు. గవర్నర్ ప్రసంగం పూర్తయ్యాక రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

# పెద్ద నోట్ల రద్దు వల్ల యువతకు అందుబాటులో ఇళ్లు

గుజరాత్‌లోని సూరత్ విమానాశ్రయంలో నూతన టెర్మినల్ విస్తరణకు మోదీ శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. పెద్ద నోట్ల రద్దు వల్ల ఏం లాభం జరిగిందని నన్ను అడుగుతూ ఉంటారు. ఈ నిర్ణయం తర్వాత సరసమైన ధరలకు ఇళ్ళు కొనుక్కున్న యువతను ఈ ప్రశ్న అడగాలి. నల్ల ధనాన్ని రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టేవారు. కానీ నోట్ల రద్దు వంటి నిర్ణయాలను తీసుకోవడం వల్ల దానికి అడ్డుకట్ట పడిందని చెప్పారు.

నాలుగేళ్ళ ఎన్డీయే పాలనలో 1.30 కోట్ల ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు. యూపీయే ప్రభుత్వం కేవలం 25 లక్షల ఇళ్ళను మాత్రమే నిర్మించిందని తెలిపారు. గత 30 ఏళ్ళలో హంగ్ పార్లమెంటు ఉండటం వల్ల దేశాభివృద్ధిపై ప్రభావం పడిందన్నారు. నాలుగేళ్ళ క్రితం ప్రజలు తమకు పూర్తి ఆధిక్యత ఇవ్వడం వల్ల దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.

# అన్ని సేవలూ ఆన్ లైన్ చేశాం

39 సిరీస్ అందుబాటులోకి వచ్చిందని, ఈ సిరీస్‌తో వాహనాలకు రిజిస్ట్రేషన్ జరుగుతుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే సిరీస్ అమల్లోకి తేవడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఈ విధానం లేదన్నారు. రవాణా శాఖలో సంస్కరణలు తీసుకొచ్చామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

***టీడీపీ పథకాలపై వైఎస్సార్‌సీపీ దుష్ప్రచారం తగదు***

టీడీపీ ప్రభుత్వ పథకాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం ఇచ్చేది గ్రాంట్ కాదు అప్పు అంటూ విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గ్రాంట్ అంటే ఎంటో కూడా వైసీపీ నేతలకు తెలియదని ఎద్దేవా చేశారు. డ్వాక్రా మహిళలకు మూడు విడతల్లో మూడు చెక్కులు ప్రభుత్వం ఇస్తోందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# లోక్‌పాల్, లోకాయుక్త నియామకాల్లో జాప్యం తగదు

లోకాయుక్తలను నియమించలేదు. అసలు ఏ పార్టీ దీని గురించి పట్టించుకోవట్లేదు అని హజారే అసహనం వ్యక్తం చేశారు. లోక్‌పాల్, లోకాయుక్తలను ఏర్పాటు చేసే వరకూ నిరాహార దీక్ష విరమించబోనని స్పష్టం చేశారు.

ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న హజారే నిరాహార దీక్ష గురించి ప్రకటించారు. 2014లో అవినీతి రహిత ప్రభుత్వం అనే నినాదంతో మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆయన లోక్‌పాల్ బిల్లును అమలు చేస్తారని, తద్వారా దేశంలో అవినీతికి కళ్లెం పడుతుందని ఆశించా. ఐదేళ్లు గడిచిపోయాయి. ఇప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. ప్రభుత్వం కావాలనే దీన్ని ఆలస్యం చేస్తూ వస్తోంది. అందుకే నేను మరోసారి దీక్షకు దిగుతున్నా అని ఆ సందర్భంలో హజారే తెలిపారు. లోక్‌పాల్, లోకాయుక్త నియామకాలపై హజారే గతంలోనూ నిరాహార దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే.

# మావోయిస్టుల పోరు... పోలీసు తుపాకీ జోరు

## దద్దరిల్లిన అటవీ ప్రాంతం.. రెండు బస్సులు దహనం.. నలుగురు నక్సల్స్ మృతి.. విస్తృత గాలింపుల్లో ఆయుధాలు లభ్యం

విజయనగరం/ పార్వతీపురంః జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతలో నక్సలైట్లు బుధవారం రాత్రి విరుచుకుపడ్డారు. ఒరిస్సా, ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో రాత్రి 12.30 గంటల నుండి గురువారం ఉదయం వరకు పోలీసు-నక్సల్స్ మధ్య హోరాహోరి కాల్పులు జరిగాయి. కాల్పులకు మందు నక్సల్స్ ప్రయాణీకుల బస్సులను రెండింటిని దగ్ధం చేశారు.. మైథిలీ పోలీసు స్టేషన్ పరిధిలో మల్కన్‌గిరి జిల్లాలో ఈ సంఘటన చోటుచేసుకుంది. సుమారు 25 మంది మావోయిస్టులు కోబ్రాకి చెందిన దళమని ప్రాథమిక సమాచారం అందింది. రెండు ప్రేవేటు బస్సులపై విరుచుకుపడి అందులో ఉన్న ఉద్యోస్తులను బస్సు నుంచి దింపి వాటిని దహనం చేశారు.

బస్సులు పూర్తిగా దగ్ధమయ్యాయి.. సమాచారం తెలుసుకున్న ఒరిస్సా రాష్ట్ర ఎస్.హెచ్.విక్కీ కెఆర్ పాండే సంఘటనా స్థలానికి చేరుకుని ఎదురుకాల్పులు చేశారు. బర్రి అనే గ్రామంలో మావోయిస్టులు ఉన్నారని తెలియడంతో పోలీసులు ఆ అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. కుంతీ జిల్లా ఆర్కి పోలీసు స్టేషన్ పరిధిలో బరి గ్రామంలో 209 కోబ్రా బృందం కాల్పులకు తెగబడటంతో మావోయిస్టులు ఎదురుపడ్డారు. వారిని చూసిన పోలీసులు అప్రమత్తమయ్యేసరికి నక్సలైట్లు నుంచి కాల్పులు మొదలయ్యాయి. దాంతో చాలా శక్తివంతమైన ఆయుధాలతో పోలీసులు ఎదురుదాడికి దిగారు. రాత్రి నుంచి ఉదయం 6.30 గంటల వరకు కాల్పుల హోరుతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. అనంతరం పోలీసులు ఆ ప్రాంతాన్ని గాలించటంతో నలుగురు నక్సలైట్‌లు మృతి చెందారు. తదుపరి ఏకె 47 తుపాకులు రెండు, 303 తుపాకి ఒకటి, పిస్తల్ ఒకటి సంఘటనా స్థలంలో దొరికాయి. ఇంకా గాలింపు కొనసాగుతోంది. ప్రాథమిక సమాచారం మేరకు నలుగురు మృతి చెందినట్లు తెలియవచ్చింది. ప్రైవేటు బస్సులు దహనమైనట్టు సమాచారం. ఈ సంఘటనతో ఆంధ్రా, ఒరిస్సా పోలీసులు అప్రమత్తమై కూబింగ్ విస్తృతస్థాయిలో చేపట్టారు.

# భారత ఆర్మీ విలువేంటో చూపించారు

ముంబయి: బాలీవుడ్ సినిమా ఉరీ.. (ది సర్జికల్ స్ట్రైక్)పై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సినిమా ప్రత్యేక ప్రదర్శనను వీక్షించిన ఆయన ట్విటర్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. సినిమా స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. న్యూదిల్లీలోని ఉప రాష్ట్రపతి భవనానికి భద్రతగా ఉండే ఇండో-టిబెటన్ సరిహద్దు పోలీసులతో కలిసి ఉరీ సినిమాను చూడటం చాలా సంతోషంగా ఉంది. ఇది స్ఫూర్తిదాయకమైన చిత్రం. భారత ఆర్మీ విలువను చూపించిన ఉరీ చిత్ర బృందానికి నా శుభాకాంక్షలు అని వెంకయ్య నాయుడు ట్వీట్ చేశారు. సినిమా వీక్షిస్తుండగా తీసిన ఫొటోలను షేర్ చేశారు.

ఉరీ సినిమాకు దేశవ్యాప్తంగా మంచి స్పందన వస్తోంది. ఈ సినిమాకు తమ రాష్ట్రంలో పన్ను మినహాయిస్తున్నట్లు ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మంగళవారం ప్రకటించారు. ఇది ప్రజల్లో దేశభక్తిని నింపే చిత్రమని మెచ్చుకున్నారు.

2016లో భారత సైన్యం పాకిస్థాన్‌పై చేపట్టిన మెరుపు దాడుల ఆధారంగా ఉరీ చిత్రాన్ని రూపొందించారు.

# భారీ జనసంద్రంగా వైకాపా పాదయాత్ర



కోటఉరట్ల: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు, మాజీ శాసన మండలి సభ్యుడు డి వి సూర్యనారాయణ రాజు చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర భాగంగా ఉదయం కైలాస్ పట్నం శ్రీ శ్రీ శ్రీ రాజ గోపాల స్వామిని దర్శించు కుని, ఆశీర్వాదం తీసుకొని పాద యాత్ర ప్రారంభం గ్రామమైన అన్నవరం గ్రామానికి కైలాస్ పట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో అన్నవరం గ్రామానికి చేరుకోవడం జరిగినది.

ఈ బైక్ ర్యాలీలో యువసేన గౌరవ అధ్యక్షుడు డి బి వి రాజగోపాల్ రాజు ,రాజబాబు, మాజీ సర్పంచ్ సిద్ద బత్తుల నాగేశ్వరరావు, జడ్పిటిసి సభ్యురాలు వెంకట లక్ష్మి, మాజీ సర్పంచులు డివి రావు, రమణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెన్నాడ రాంబాబు మరియు బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, వైయస్సార్ నాయకులు, వైయస్సార్ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సరిపడా వైద్యులను నియమించి వైద్యసేవలందించండి

## సిపిఐ(ఎం) డిమాండ్

నక్కపల్లిః విశాఖ జిల్లా నక్కపల్లి 30 పడకల ఆసుపత్రిలో వైద్యులు కొరత తీవ్రంగా ఉంది. ఈ ఆసుపత్రికి రోజుకు 300 నుండి 350 వరకు రోగులు వస్తుంటారు. సరిపడా డాక్టర్లు లేకపోవడం కారణంగా రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. అప్పలరాజు పేర్కొన్నారు.

అంతేకాకుండా ఈ ఆసుపత్రి నేషనల్ హైవే-16కి ఆనుకొని ఉండడం వలన హైవేపై ప్రమాదాలు జరిగినా వారిని కూడా వైద్యం కొరకు ఇక్కడకే తీసుకు వస్తున్నారు. వైద్యులు సరిపడా లేకపోవడంచేత వైద్యం అందక గాయాలు పాలైన వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కార్యదర్శి లోకనాథం తెలియజేశారు.

ప్రస్తుతం డిప్యూటీ సివిల్ సర్జన్లు ఇద్దరుకు ఒక్కరే వున్నారు. జనరల్ మెడిసన్‌లేరు, చంటి పిల్లలు డాక్టర్ లేరు, వీర్ని వెంటనే నియమించాలి. గైనిక్ డాక్టర్‌ను పర్మినెంట్‌గా ఉండేటట్లు చూడాలని కోరుతున్నామని కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

# అహింసామార్గంద్వారా బ్రిటిషర్లను గడగడలాడించిన గాంధీ

- ప్రస్తుత సమాజంలో హింస ఎక్కువగా చోటుచేసుకుంటోంది
- గాంధీజీ మార్గాలు ఎప్పుడూ అనుసరణీయమే
- వివేకానందలో మహాత్మాగాంధీ వర్థంతి



విశాఖపట్నంః స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలో జాతిపిత మహాత్మా గాంధీ వర్థంతి ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఆయన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గం ద్వారా మన దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. గాంధీజీ భారతీయులకు సంపూర్ణ సాతంత్ర్యాన్ని కావాలని నిర్భయంగా చాటారని, క్విట్ ఇండియా ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం నిర్వహించి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించారని, ప్రస్తుత సమాజంలో హింస ఎక్కువగా చోటు చేసుకుంటోందన్నారు. ఈ విధానానికి స్వస్తి పలకాల్సిన అవసరం నేటి సమాజానికి ఎంతైనా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ గాంధీజీ మార్గాలను అనుసరించి, తోటి మనుషులతో ప్రేమగా మెలగాలన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన గాంధీజీ మహ్మదీయుల పక్షపాతి అని భావించిన నాథూరామ్ గాడ్సే అనే వ్యక్తి తుపాకీ గుళ్లకు బలై జనవరి 30వ తేదీన గాంధీజీ కన్ను మూశారని, మహాత్మా గాంధీ మన ముందు లేకపోయినా ఆయన సందేశం నిరంతరం వినిపిస్తూనే ఉంటుందని రఘురామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్యాల రాజశేఖర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్ముడికి ఘననివాళి



మధురవాడ : ఐదవ వార్డ్ సిపిఐ కార్యాలయంలో జనసేన, వామపక్ష పార్టీల నాయకులు భారతీయ జనతా పార్టీ ఎన్ డి ఏ కేంద్ర పాలన పై సమావేశం నిర్వహించారు, విభజన హామీలు తుంగలో తొక్కి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని కనీసం ఆఖరి బడ్జెట్ లో నైనా వెనకబడిన జిల్లాలకు ప్రధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ప్రత్యేక హోదా, రైల్వే జోన్, తదితర హామీలన్నిటినీ ఇవ్వకుండా అన్యాయం చేసినందుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి ఒకటో తేదీన తలపెట్టిన దేశవ్యాప్త బంధును జయప్రద చేయాలని వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్య సంస్థలు, రవాణా వాహనదారులు, బందుకు సంపూర్ణ మద్దతు ఇచ్చి మన ఆంధ్ర ప్రదేశ్ సత్తెను చూపాలని పిలుపునిచ్చారు, దీనికి సంబంధించి పోస్టర్ను విడుదల చేశారు,.

ఈ కార్యక్రమానికి సిపిఐ జోన్ కార్యదర్శి వి అప్పలరాజు, వేలన్గిని రావు, మేఘూ రావు, సిపిఎం జోన్ కార్యదర్శి ది అప్పలరాజు, సి ఐ టి యు నాయకుడు పేర్ల రాజ్ కుమార్, నాలుగో వార్డ్ జాన్ సేన అధ్యక్షుడు సంతోష్ నాయుడు, ఐదవ వార్డ్ జనసేన అధ్యక్షుడు సంతోష్ బరాటం, జిల్లా నాయకులు బి బి కృష్ణయ్య, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## విఎంఆర్‌డిఎ కాంట్రాక్టు కార్మికులకు కనీసవేతనం

# రూ. 18వేలుగా చెల్లించాలి

విశాఖపట్నంః విశాఖ మెట్రో రీజనల్ డెవలప్‌మెంట్ అథారిటీ (విఎంఆర్‌డిఎ)లో గల వివిధ పార్కులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలుగా చెల్లించాలని సిఐటియు నగర అధ్యక్షుడు ఆర్.కె.ఎస్.వి.కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విఎంఆర్‌డిఎ పరిధిలో ఉన్న సెంట్రల్ పార్కు, కైలాసగిరి, ఉడా పార్కు, తొట్లకొండ, హెల్త్ ఎరినా మొదలగు పార్కులలో పనిచేస్తున్న 200 మంది కాంట్రాక్టు కార్మికులు సిఐటియులో చేరడం జరిగింది. ఈ సందర్భంగా జగదాంబ వద్దగల సిఐటియు ఆఫీస్‌లో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు నగర అధ్యక్షుడు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడంలో విఆర్‌ఎండిఎ పాత్ర చాలా కీలకమైందన్నారు.

వీరందరికీ వెంటనే విఎంఆర్‌డిఎ గుర్తింపుకార్డులు, సంవత్సరానికి 2 జతల యూనిఫాంలు, పిఎఫ్, ఇఎస్ఐ, సెలవులు, వీకర్ సెక్షన్స్‌కు నిర్మిస్తున్న ఇళ్ళను వీరికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు పి.వెంకటరెడ్డి, సిఐటియు నగర కార్యదర్శి బి.జగన్, సిఐటియు జిల్లా నాయకులు కె.లోకనాథం, తదితరులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు నిరంతరంగా పోరాడుతుందన్నారు. సిఐటియులో చేరినందుకు కార్మికులందరికీ అభినందనలు తెలియజేసారు.

అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా ఆర్.కె.ఎస్.వి.కుమార్, అధ్యక్షులుగా సిహెచ్.దుర్గఅప్పారావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా కె.సింహాద్రి, వి.ప్రభాకర్‌రావు, కె.అప్పలస్వామి, సహాయ కార్యదర్శులుగా కె.నవీన్‌కుమార్, ఎ.తాతారావు, కాశిలు, కోశాధికారిగా ఓ.పోలిరాజు మరియు 15మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ములగాడ : పారిశ్రామిక ప్రాంతం 49 వార్డు పరిధిలో గలా మల్కాపురం మార్కెట్ అభివృద్ధి పనులకు బుధవారం తెలుగుదేశం పార్టీ జన్మభూమి కమిటీ సభ్యులు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ పాల్గొని శంకుస్థాపన చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ మల్కాపురం మార్కెట్లో వ్యాపారస్తులు వర్షం వచ్చిందా ఎండ వచ్చిన ఇటువంటి నీడ లేకుండా వ్యాపారం చేస్తున్నారు దీన్ని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణ బాబు దృష్టికి తీసుకొని వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి మార్కెట్ పనుల నిమిత్తం సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో మార్కెట్ యార్డ్ ను నిర్మాణ పనులు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందని ఇలాగే వార్డులో ఎటువంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకొని రావాలని ఎప్పుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మీ వెంటే ఉండి మిమ్మల్ని ముందుకు నడిపిస్తామని రానున్న ఎన్నికల్లో మళ్లీ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు

ఇదే తరహాలో 49 వార్డులో నూతన పెన్షన్లు సుమారుగా 156 మందికి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు కార్యక్రమంలో ఎఈ మణి కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి పోలిరెడ్డి నీలపు జోగిబాబు శ్రీ లక్ష్మి సన్యాసిరావు ఊరుకుటి పైడి రాజు బర్ల కనకరాజు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వ్యాపారస్తులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి 1న డయల్ యువర్ యూనివర్శిటీ

*విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమివ్వనున్న అధికారులు*

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 1వ తేదీన డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిస్తారు. విద్యార్థులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి తన సందేహాలకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. ప్రతీ నెల మొదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీని నిర్వహించడం జరుగుతుంది.

## *ప్రతిభ అవార్డు గ్రహీతలు బ్యాంక్ అకౌంట్ వివరాలు ఇవ్వని వారు సత్వరం వివరాలు అందించాలి*

### ఏయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సుధాకర్ రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం :రాష్ట్ర ప్రభుత్వం 2018 సంవత్సరానికి అందించిన ప్రతిభా అవార్డులు సాధించిన విద్యార్థులు తమ బ్యాంక్ అకౌంట్ నంబరు, ఆధార్ నంబరులను అందించని వారు వెంటనే అందించాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభా అవార్డులతో పాటు అదించే నగదును నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్‌లలో జమచేయడం జరుగుతుందన్నారు. విద్యార్థి బ్యాంక్ అకౌంట్, ఐఎఫ్ఎస్‌సి కోడ్, ఆధార్ నంబర్లను సత్వరం తమకు పంపాలని కోరారు. ఈ వివరాలు నమోదు చేయని విద్యార్థులకు బ్యాంక్‌లలో నగదు జమ చేయడం సాధ్యం కాదన్నారు. విద్యార్థులు దీనిని గమనించి సంబంధిత వివరాలను సత్వరం ceo@andhrauniversity.edu.in పంపాలని కోరారు. మరింత సమాచారం కోసం 0891 2844177 నంబరుకు సంప్రదించాలి. విధంగా ఈ సమాచారాన్ని ప్రదాన సంచికలో ప్రచురిచమని మనవి చేస్తున్నాము.

# శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపు కార్యక్రమం




విశాఖపట్నం : రామాటాకీసు దరి శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాలలో 24.01.2019 నుండి 30.01.2019 వరకు స్పెషల్ క్యాంప్ నక్కవాని పాలెం, క్రాంతి నగరు, చైతన్య నగర్, ఖ.=.వీ కోలని మరియు పరిసర ప్రాంతాలలో స్వచ్ఛభారత్, ఓటరు నమోదు కార్యక్రమం, ప్లాస్టిక్ వినియొగం వలన వచ్చే అనర్థాలు మరియు వివిధ రోగముల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినారు. వీధులలో ర్యాలి నిర్వహించి పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేసారు. వీధులలో మురుగు కాల్వలో చెత్త వేయకూడదని

జివియంసి పారిశుద్ధ సిబ్బందికి మాత్రమే తడి, పొడి చెత్త వేరు వేరుగా ఇవ్వవలసిందిగా విజ్ఞప్తిచేసినారు. పర్యావరణ పరిరక్షణకై అవగాహన కలిపించారు. అనంతరం డెంగ్యూ మరియు మలేరియ వ్యాధులపై అవగహన ర్యాలి చేపట్టారు. ఈ స్పెషల్ క్యాంప్ ముగింపు కార్యక్రమాన్ని నక్కవాని పాలెం దరి ఉన్న మున్సిపల్ పాఠశాలలో గల విధ్యార్థిని విద్యార్థులకు వివిధ సాంస్కృతిక మరియు ఆట

పాటలలో పోటీలను నిర్వహించి గెలుపొందిన విధ్యార్థిని విద్యార్థులకు ఆ స్కూలు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యా యుల సమక్షంలో శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్, ఉపాధ్యాయ సిబ్బంది బహుమతులు ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమానికి అధిక

సంఖ్యలో గ్రామస్థులు విచ్చేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ప్రతి ఒక్క విధ్యార్థిని మరియు సిబ్బందిని కళాశాల సెక్రటరి కరస్పాండెంట్ టి. రవి శంకర్ వర్మ ప్రత్యేకంగా అభినంధనలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాస రావు, ఎన్.ఎస్.ఎస్ కో - ఆర్డినేటర్ ఎస్. శ్రీనివాస రావు ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విధ్యార్థిని విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్ముని ఆశయ వారసులుగా యువత నిలవాలి

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




*గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ప్రసంగిస్తున్న వీసీ నాగేశ్వర రావు*

ఆంధ్రవిశ్వవిద్యాలయం : మహాత్మాగాంధీజీ ఆశయ వారసులుగా యువతరం నిలవాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

అనంతరం మాట్లాడుతూ మహాత్ముడు ఆకాంక్షించిన భారతావని నిర్మాణం జరగాలన్నారు. ఆయన ఆశయ సాధన దిశగా యువతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.సుమిత్ర, గాంధీ సెంటర్ సంచాలకులు ఆచార్య ఎ.బి.ఎస్.వి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం గాంధీ అధ్యయన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ సాధారణ పౌరులతో మమేకమై స్వాతంత్ర్య ఉద్యమాన్ని గాంధీజీ నడిపించిన విధానాన్ని వివరించారు. ఆయనలో నాయకత్వం, భావ నైపుణ్యాలను విద్యార్థులు గమనించాలన్నారు.

కేంద్రం సంచాలకులు ఆచార్య ఏ.బి.ఎస్.వి రంగారావు మాట్లాడుతూ విశ్వజనీయ వ్యక్తిగా గాంధీజీ నిలుస్తారన్నారు. ఆయన కేవలం ఒక ప్రాంతానిక, దేశానికి పరిమితమైన వ్యక్తి కాదన్నారు. ప్రపంచం ఆయనను తమ వ్యక్తిగా చేసుకుందన్నారు. సోషియాలజీ విభాగం గౌరవ ఆచార్యులు కె.రాధాక్రిష్ణ మూర్తి మాట్లాడుతూ మహాత్మ గాంధీజీ వివక్షత రహితంగా, అసమానతలు లేని సమాజాన్ని కాంక్షించారన్నారు.

సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య టి.శోభశ్రీ మమాత్మునిపై గీతం ఆలపించారు. కార్యక్రమంలో ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# జాతిపితను స్మరించుకున్న కాంగ్రేస్ నాయకులు



మదురవాడ : మదురవాడ 5వ వార్డు చంద్రంపాలెం బాపూజీకళామందిరం వద్ద మహాత్మా గాంధీ 71వ వర్ధంతి కార్యక్రమం 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా గాంధీ గారి నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈసందర్భంగ వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్రం సంపాదించిన వ్యక్తులలో ప్రముఖులు మహాత్మా గాంధీ అని నేటి సమాజంలో ఎలాంటి సమస్యనైనను అహింసా మార్గంలోను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, నేటి తరం యువత గాంధీ మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో భీమిలి బ్లాకు 2 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, 4వ వార్డ్అధ్యక్షులు పోతిన ఎల్లాజీ, మాజీ సర్పంచ్ పిళ్లా లక్ష్మణ,

పిళ్లా నర్సింగరావు ,పోతిన వెంకట రమణ,, పిళ్లా అప్పన్న, పీస రామరావు,జగుపిల్లి అప్పారావు పిళ్లా పోతురాజు,బ్రహ్మం,

బి.రాంబాబు, పిళ్లా రాము, యస్. రమేష్ కాటుపిల్లి గోపి, మరియు జనసేన నాయకులు జగుపిల్లి నాని, పిళ్లా శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### అడవుల పరిరక్షణకు హరితహారం

రాష్ట్ర ప్రభుత్వం హరితహారం పేరుతో పచ్చదనాన్ని పెంచటానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటూనే అడవుల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టింది. అటవీ సిబ్బంది, పోలీసుల సాయంతో పటిష్టమైన అటవీ పరిరక్షణ చర్యలు చేపట్టాలని దానికి ప్రత్యేక కార్యాచరణను సూచించటం ముదావహం. అటవీ, రెవెన్యూ, పోలీసు విభాగాలు సమన్వయంతో పనిచేసి అడవుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలనీ, అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలనీ సూచించింది. అడవుల నరికివేతను, కలప అక్రమ రవాణాను తీవ్ర నేరంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించటం గమనార్హం. రాష్ట్రం ఏర్పడిన ఈ నాలుగున్నరేండ్ల కాలంలోనే మూడు వేలకు పైగా హెక్టార్లలో అటవీ సంపదను దొంగలు దోచుకెళ్లారు. కలప స్మగ్లింగ్‌కు సంబంధించి 45 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. సుమారు ఐదు వేలకు పైగా లారీలు, జీపులు, ట్రాక్టర్లను అటవీ సిబ్బంది పట్టుకున్నారంటే అడవుల నరికివేత, కలప స్మగ్లింగ్ ఏ తీరు న జరుగుతున్నదో ఊహించుకోవచ్చు. కానీ మన అటవీ శాఖ పట్టుకున్న సరుకు విలువ మాత్రం 40 కోట్లు మాత్రమే ఉన్నది. ఒకప్పుడు అభయారణ్యాలుగా నల్లమల అడవి, మంచిర్యాల, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో విస్తరించి ఉన్న అడవులు ఇప్పుడు మైదానాలుగా మారిపోయాయి. ఒక్క మంచిర్యాల జిల్లా అన్నారం అటవీ ప్రాంతంలోనే గతేడాది కాలంలోనే 500 హెక్టార్ల విస్తీర్ణంలో అటవీ సంపద మాయమైంది. ఈ క్రమంలోనే అడవుల నరికివేతను అరికట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా 54 చెక్‌పోస్టులను ఏర్పాటుచేయటానికి నిర్ణయించింది. హరిత తెలంగాణగా మార్చటానికి కంకణబద్ధమై పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ సమతుల్యానికి ప్రాణధాతువుగా ఉండే అడవుల సంరక్షణకు పెద్దపీట వేయటం ఆహ్వానించదగినది. అడవులకు ఈ జగతికి ఉన్న ఊపిరితిత్తులని పేరు. ప్రాణికోటికి ప్రాణాధారమైన ఆక్సిజన్ వాయువును ఉత్పత్తి చేయటమే కాదు, అడవి ఆహారానికి ప్రధాన వనరుగా నిలుస్తున్నది. విలువైన వన సంపద, ఖనిజ సంపదలకు నిలయాలుగా కూడా ఉండటంతో ఏ ప్రాంతానికై నా, దేశానికైనా అన్నివిధాలుగా అటవీ సంపదే కీలకంగా నిలుస్తున్నది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో అటవీ విస్తీర్ణం తక్కువగా ఉండటం ఆశ్చర్యక రం. జపాన్ భూ భాగంలో 68 శాతం, బ్రెజిల్ లో 59, రష్యాలో 49, ఐరోపా దేశాల్లో 38 శాతం, అమెరికాలో 34 శాతం మేర అడవులు విస్తరించి ఉన్నాయి. కానీ మన దేశంలో 21 శాతం మాత్రమే అడవి ఉన్నది. ఒకప్పుడు విస్తారంగా విలసిల్లిన భారత అటవీ సంపద పాలకుల నిర్లక్ష్యం, దూరదృష్టి లోపం కారణం గా గణనీయంగా కృషించిపోయింది. ఏటా లక్షలాది ఎకరాల అటవీ భూములు అన్యాక్రాంతమవుతూ, అక్రమ చొరబాట్లు, నరికివేతల కారణంగా మైదానాలుగా మారిపోతున్నాయి. ఇలా అడవులు తరిగిపోతుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందనే హెచ్చరికలతో 1980లో కేంద్రం అటవీ పరిరక్షణ చట్టం తెచ్చింది. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం- అటవీ భూమిని అటవీయేతర కార్యక్రమాలకు వినియోగించే ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ఒక హెక్టారు విస్తీర్ణానికి పది లక్షల నష్ట పరిహారాన్ని అటవీశాఖకు చెల్లించాలి. ఇతర కార్యక్రమాలకు బదలాయించిన అటవీ భూమికి సమానమైన భూ విస్తీర్ణంలో మరోచోట అడవుల పెంపకం చేపట్టాలి. కానీ ఈ నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వాలు కనీస ప్రయత్నాలు చేసినా ఇప్పుడు ఇంతటి దుస్థితి ఉండేది కాదు. వాతావరణ వైపరీత్యాలు సంభవించేవి కాదు. అతివృష్టి, అనావృష్టి ఉండకపోయేవి. ఇప్పటికైనా జాతీయంగా పటిష్టమైన వన సంరక్షణ విధానాలను అమలు చేయాలె. ఏటా 3 లక్షల పైచిలుకు ఎకరాల అటవీ భూముల బదలాయింపును వీలైనంత మేర తగ్గించాలి. అభివృద్ధి సూచికలైన జలాశయాలు, సాగునీటి ప్రాజెక్టులు, రైల్వేలకు తప్ప అటవీ భూముల బదలాయింపును నివారించాలి. ఖనిజాల తవ్వకాల కోసం ప్రైవేట్ కంపెనీలకు అనుమతులు ఇవ్వ డం వల్లనే అడవుల విధ్వంసం పెద్ద ఎత్తున జరుగుతున్నదన్న ఆరోపణలున్నాయి. అనివార్యమైన పరిస్థితుల్లోనే అటవీ భూములను వెచ్చించి, నిబంధనలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ అటవీ పెంపకం చేపట్టాలి. ఈ క్రమంలోనే టీఆర్ సుబ్రమణ్యన్ కమిటీ సిఫార్సులను కచ్చితం గా అమలుచేయటం అత్యవసరం. 1950 నాటినుంచి వన సంరక్షణ సమితిలు ఉన్నా, ప్రభుత్వాలు మరెన్ని కొత్త చట్టాలు తెచ్చినా ఆచరణలో ఆశించిన ఫలితాల్లేవు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం శాస్త్రీయ పద్ధతిలో అటవీ పెంపకం, సంరక్షణ చర్యలను చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నది.

గుంటూరు, కృష్ణా యూనిట్ ఆధ్వర్యంలో

## స్వచ్ఛ భారత్ మిషన్‌పై అవగాహన సదస్సు

- విజయవాడను మెదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నాం
- అడిషనల్ కమిషనర్ డి. చంద్ర శేఖర్
- వారానికి కనీసం రెండు గంటలు స్వచ్ఛతకోసం ప్రజలు కేటాయించాలి
- ఫీల్డ్ అవుట్ రీచ్ బ్యూరో అధికారి కె.ఎస్.ఆర్.మూర్తి
- ప్రభుత్వ పథకాల ప్రచారంలో ఫీల్డ్ అవుట్ రీచ్ బ్యూరో కృషి హర్షణీయం
- అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కం టాక్స్ వై. రామ్మోహన రావు




విజయవాడః విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక జమ్మిచెట్లు సెంటర్ సమీపంలోని బి.ఎస్.ఆర్.కె ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) పై ఈరోజు ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. కేంద్ర సమాచార మరియు ప్రసారమంత్రిత్వశాఖకు చెందిన క్షేత్ర ప్రచార విభాగం (ఫీల్డ్ ఔట్ రీచ్ బ్యూరో ) గుంటూరు మరియు క ృష్ణా యూనిట్ ఈ సదస్సును నిర్వహించింది. గాంధీ మహాత్ముని 71వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి కుసుమాలతో ఘనంగా నివాళులుఅర్పించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ గాంధీజి కలలుకన్న పరిశుభ్రమైన దేశంగా భారతావనిని తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహిస్తోందని అన్నారు. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా విజయవాడ నగరాన్ని పరిశుభ్రమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏటా ప్రకటించే స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం 05వ స్థానంలో ఉందని,2019 సంవత్సరానికిగాను దేశంలోనే మొదటి స్థానంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నునిలిపేందుకు మున్సిపల్ కమిషనర్, మేయర్ ఆధ్వర్యంలో అధికారులు, కార్పొరేటర్లు, కార్మికులు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఫీల్డ్ అవుట్ రీచ్ బ్యూరో అధికారి కె.ఎస్.ఆర్. మూర్తి మాట్లాడుతూ, గాంధీ మహాత్ముని 150 జయంతి, 2019 అక్టోబర్ 02 నాటికి భారత దేశాన్ని స్వచ్ఛభారత దేశంగా రూపుదిద్దే లక్ష్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ఒక మిషన్ విధానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్తని వేరు చేసే విధానాన్ని తెలిపే పాంప్లెట్‌ను అతిధులుఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా హాజరైన అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ వై. రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ప్రచారంలో ఫీల్డ్ అవుట్ రీచ్ బ్యూరో, గుంటూరు యూనిట్ చేస్తున్న కృషి హర్షణీయమని అన్నారు. ఇంట్లోనే చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందిస్తే, దేశానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని, స్వచ్ఛ భారత్ ని సాధించడంలో గ్రీన్ వర్కర్స్, పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని తెలిపారు.

ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిధిగా హాజరైన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎగ్జక్యూటివ్ డైరక్టర్ వినాయకం మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ప్రజలను చైతన్య పరచడం ద్వారానే పరిశుభ్రతను మొరుగు పర్చవచ్చని ఆయన అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా రూపుదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిమనిషి స్వచ్ఛతని ఒక అలవాటుగా మార్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

ఛీఫ్ మున్సిపల్ హెల్త్ అధికారి డా. కె. అర్జున్ రావు మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవ గృహాలుగా మరుగుదొడ్లను పరిగణించాలని, ఈ విషయం పట్ల విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నామన్నారు. పట్టణ ప్రాంతాలలో పేదలుండే బస్తీలలో, ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేక ఎదుర్కొంటున్న సమస్యని రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు.

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ కె.క ృష్ణకుమారి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అమ్మ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వై. సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో, పేదల్లో ఆత్మన్యూనత తొలగించే ఉద్యమంగా 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని నగరంలో మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు తమ సంస్థ క ృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గేయ మరియు నాటక విభాగానికి చెందిన కళాబ ృందాలు స్వచ్ఛ భారత్ పై ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యా యులు నాగరాజు, అసిస్టెంట్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఇక్బాల్, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, మెప్మా కార్యకర్తలు, క్షేత్ర ప్రచార విభాగం, గుంటూరు మరియు కృష్ణా సిబ్బంది, ఐసిడిఎస్ కార్యకర్తలు, మున్సిపల్ కార్మి కులు, పాఠశాల విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మహాత్మునికి ఘన నివాళి




అచ్యుతాపురం : భారతదేశంలో కుష్ఠ వ్యాధిని పూర్తిగా నిర్మూలించినప్పుడే జాతిపిత మహాత్మాగాంధీజికి నిజమైన నివాళర్పించినవారం అవుతామని ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ అన్నారు .బుధవారం మండల కార్యలయంలో మహాత్మాగాంధీజి వర్ధంతి పురస్కరించుకొని ఆయన గాందీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .జాతీయ కుష్ఠ నిర్మూలన దినోత్సవం స్పర్శ కార్యక్రమంలో బాగంగా అధికారులు ,ప్రజాప్రతినిదులచే కుష్ఠ వ్యాధిని నిర్మూలిద్దామని ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో జడ్పీటిసీ జనపరెడ్డి శ్రీనివాసరావు ,ఎంపీడీఓ బలరాముడు ,వైద్యాధికారిణి ఏ కనకమహాలక్ష్మి ,ఆయుష్ వైద్యాధికారిణి లక్ష్మి శైలజ ,మండల టిడిపి నాయకులు జనపరెడ్డి నర్సింగరావు ,కూండ్రపు వెంకునాయిడు ,బైలపూడి రామదాసు, పిహెచ్ సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమయం (కవి)

### కర్తవ్య పాలన

కర్తవ్యోన్ముఖులను గావించునది
ఋణమార్గంలో నడిపిస్తూ
గమ్యానికి చేర్చునది
అరిషడ్వర్గాలను లోబరుచుకొని
కోరికల గుర్రాలకు పగ్గాలు వేసి
శాంతి, అహింస, కరుణ, ప్రేమ
దైవిక గుణాలను అలవర్చునది
భక్తి కరదీపిక భగవద్గీత
ఇష్టదేవతా సాక్షాత్కార మొనరించునది
భక్తి, జ్ఞాన,యోగ మార్గములలో
జీవితానికి దివ్యత్వం ఒసంగునది
స్వస్వరూప సాక్షాత్కారం ప్రసాదించునది
సకల మానవాళికి కర్తవ్య పాలన దిశగా
నడిపించు దివ్య, పవిత్ర గ్రంథం భగవద్గీత

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : పుష్య; తిథి :ఏకాదశి రా.7.31; జ్యేష్ఠ రా.9.13; రా.తె.వ.5.41ల

గురువారం 31 -01 -2019

a **మేషం** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం.

b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

c **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.


f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి.

g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంత మంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

## బాబాను దర్శించిన యోగులు



శ్రీ రాఘవేంద్ర స్వామీజీ

ముద్దనహళ్ళి పాఠశాలా ప్రాంగణమైన శ్రీ సత్యసాయి గ్రామానికి ఒకసారి మళ్ళాడిహళ్ళి నుంచి ఒక మహా సత్వగుణ సంపన్నుడు విచ్చేశారు. వారి పేరు శ్రీ రాఘవేంద్రస్వామీజీ. వారు ప్రజలకు చిరపరిచితులైన ఒక మహాయోగి. తన యోగ సాధన చేత వందేళ్లకు పైగా జీవించిన ఒక తపస్వి. 1975వ సం॥లో వారు సత్యసాయి గ్రామాన్ని సందర్శించినప్పుడు వారికి తొంభై ఏళ్ళ వయస్సున్నది. అయితే వారు ఎంతో ఉత్సాహంగా, తన వయస్సును మరపించే చురుకుదనంతో ఉన్నారు. వారు పాఠశాల ప్రాంగణమంతా తిరిగి చుట్టూ పరిసరాలు చూసి ఆనందించి 'ఇది యోగ సాధనకు, ఆధ్యాత్మిక అనుభవాలకు చాలా చక్కని ప్రదేశం' అన్నారు.

'ఈ విద్యాలయం అభివృద్ధికి ఇంకా చాలా పని చేయవలసి ఉంది' అని శ్రీ నరసింహమూర్తిగారు వారితో అన్నప్పుడు రాఘవేంద్రస్వామిజీ 'కేవలం పనిచేయటం మాత్రాన ఏదీ సాధింపబడదు. తపోదీక్ష ఉండాలి. నిజమైన పని తపోదీక్షతో గాని సాధింపబడదు' అన్నారు. విద్యాలయం లోపల ప్రార్థనా మందిరంలోకి ప్రవేశింపగానే వారు బాబా చిత్రపటం ముందు భక్తిభావం పెల్లుబుకుతుండగా సాష్టాంగ నమస్కారం చేశారు. అప్పుడు నరసింహమూర్తిగారు వారిని 'స్వామిజీ! మీరు భగవాన్ బాబా గారిని చూశారా?' అని అడిగారు. అప్పుడు ఆయన పెద్దగా నవ్వి 'అన్ని ప్రదేశాలలోనూ, అన్ని సమయాల్లోను ప్రతిక్షణం నేను బాబావారిని చూస్తూనే ఉంటాను' అన్నారు. అప్పుడు రాఘవేంద్రస్వామి తన అనుచరులతో బాబా భక్తుడైన ఒకరిని గురించి ఒక ఆసక్తికరమైన సన్నివేశం చెప్పారు. ఆ భక్తుడు ప్రశాంతి నిలయానికి మొట్టమొదటిసారిగా వెళ్ళి బాబావారిని కలుసుకున్నప్పుడు జరిగిన సంఘటన అది:

బాబా వారు అడిగారు 'నీకు జ్ఞాపకం ఉందా? ఒక పౌర్ణమినాటి రాత్రి మనిద్దరం ఒక ఎద్దుల బండిలో కలిసి ప్రయాణం చేశాము' అని. ఆ మాట విని ఆ భక్తునికి ఆశ్చర్యం కలిగింది. తాను బాబావారిని కలుసుకోవటం ఇదే మొదటిసారి కదా. అలాంటప్పుడు తామిద్దరూ కలుసుకొన్నదెప్పుడు? ఎద్దుల బండిలో ప్రయాణం చేసిందెప్పుడు? అదీ ఒక పౌర్ణమినాటి రాత్రి అని బాబా ప్రత్యేకంగా చెప్తున్నారు! అతడు నిశ్చిత కంఠంతో అన్నాడు 'లేదు, స్వామి! లేదు' అని. అప్పుడు స్వామి మందస్మితంతో మధురమోహన వదనంతో అన్నారు. 'నాయనా! ఆ విషయాన్ని నీవెలా మరచిపోగలిగావు? ఇరవైఏళ్ళ క్రితం పుచ్చపువ్వులా వెన్నెల కాస్తున్న ప్పుడు నువ్వు నీ గురువుగారితో కలిసి ఎద్దులబండిలో ప్రయాణం చెయ్యలేదూ?' అలా అంటూ బాబావారు ఆ భక్తుడి తలమీద సన్నగా ఒక దెబ్బ వేశారు. అప్పుడు ఆ భక్తుడికి తాను, తన గురువుగారైన రాఘవేంద్ర స్వామివారితో ఎద్దులబండిపై ప్రయాణం చేసిన సన్నివేశమంతా గుర్తుకువచ్చింది.. నేను, నీ గురువు రాఘవేంద్రస్వామి వేరు వేరు కాదు. నేను వారు ఒకటే అని తమ అభేదత్వాన్ని బాబా ఎంత సరళసుందరంగా, ఎంత మధుర మనోహరంగా తెలియజేశారు! బాబా తమ దివ్యమైన అస్తిత్వ వైభవాన్ని యోగులతో ఎలా పంచుకుంటారో దీనిని బట్టి మనకు అర్థమవుతుంది. బ్రహ్మవిత్ బ్రహ్మైవ భవతి అంటే ఇదే కాబోలు అనిపిస్తుంది.


శ్రీ సంత్ ఆసారామ్ బాపు

ఆధ్యాత్మిక రంగంలో సుప్రసిద్ధులైన యోగిపుంగవులు శ్రీ సంత్ ఆసారామ్ బాపు మహాశయులు. ఈయన 17.4.1941లో సంయుక్త పాక్ పరగణాలోని సింధ్ ప్రాంతంలో, నవాబ్‌షా జిల్లాలో బెరానీ గ్రామంలో మెహగిబా, థామల్ సిరుమలానీ దంపతులకు జన్మించారు. దేశ విభజన జరిగిన తరువాత ఆ కుటుంబం గుజరాత్‌లోని అహమ్మదాబాద్‌కు వచ్చి స్థిరపడింది.

వీరి చిన్నప్పటి పేరు అసుమల్ సిరుమలానీ. చిన్ననాటనే తండ్రి గతించటము, తల్లి ఆధ్యాత్మిక భావములతో ఈ బాలుణ్ణి పెంచి పెద్ద చేయటము జరిగింది. అసుమల్ యువకుడైన తరువాత కృష్ణుని పుణ్యభూమియైన బృందావనం వెళ్ళారు. ఆధ్యాత్మిక తపనతో, సత్యాన్వేషణతో సరేశ్వరధామ్, హిమాలయాలు, మౌంట్ అబూ మున్నగు ప్రదే శాలు సంచరించారు. చివరకు స్వామి లీలా షాహ్‌జీ మహరాజ్‌ని గురువుగా స్వీకరించి, ఎన్నో కఠిన పరీక్షలకు ఓర్చి ఆయనకు శిష్యుడయ్యారు.

... సశేషం

### సంకీర్తన



బాబ్జి

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఆరోగ్యశ్రీలో మరిన్ని సేవలు చేర్పు: మంత్రి ఎన్.ఎమ్.ఫరూక్







విజయనగరం: ఇకపై ప్రేవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి కూడా ఆరోగ్యశ్రీ ద్వారా 2 లక్షల పరిమితి ఉన్న వైద్య ఖర్చులను 5లక్షల దాకా మంజూరుచేయడం జరుగుతుందని రాష్ట్ర వైద్య, విద్య, మైనారిటీ సంక్షేమ శాఖామాత్యులు ఎన్.ఎమ్,ఫరూక్ తెలిపారు. గర్భాం గ్రామంలో ఒక కోటి 18 లక్షల రూపాయలతో నిర్మించిన పిహెచ్‌సి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ ఏడాది 12వేల కోట్ల రూపాయల సి.ఎం.రిలీఫ్ ఫండ్ అందించడం జరిగిందని తెలిపారు. ఇకపై 1046 వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్సకు అనుమతులు ఇచ్చామన్నారు. రాష్ట్ర భూగర్భ, గనుల శాఖామాత్యులు ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు మాట్లాడుతూ 40 పిహెచ్‌సిలు 24 గంటలూ పనిచేసేవిధంగా మార్చామని తెలిపారు. ఈ సందర్భంగా సి.ఎం.రిలీఫ్ ఫండ్, చంద్రన్న భామా చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ డా.శోభాస్వాతిరాణి, వైస్‌చైర్మన్ బలగం కృష్ణమూర్తి, ఎమ్మెల్యే కిమిడి గణపతిరావు(మాజీ) ఆర్.పి.భంజదేవ్ తదితర అధికార ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏటికె సేవలో మంత్రి : అనంతరం మంత్రి ఎన్.ఎమ్,ఫరూక్ ను జెడ్పీ గెస్ట్ హౌస్‌లో విజయనగరం ఏ.టి.కె. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సంస్థ చేస్తున్న సేవలను ఆయన గుర్తిస్తూ తాను కూడా అన్నదాన సమారాధనలో పాల్గొనేందుకు స్థానిక రైల్వేస్టేషన్ దగ్గర పేదవారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.విజయ భాస్కర్, ప్రతినిధులు డాక్టర్ శ్రీధర్, ఖుష్రూ, ఖాదర్‌బాబు, తాలాడ ఢిల్లీరావు, విశాఖ అబ్దుల్‌కలాం స్మారక సేవా సంఘం ప్రతినిధి అజాద్, విజయనగరం చేయూత సేవా సంఘం ప్రతినిధి ముడిదాపు రాము, నాగరాజు, కోటేశ్వరరావు, పవన్‌కుమార్, ఆది, ఇప్పిలి గిరిధర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులకు శుభవార్త

**- 70 సంవత్సరముల వయస్సు నిండిన వారికి 10 శాతం అదనపు పెన్షన్**

చోడవరం : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులకు శుభవార్త. 70 సంవత్సరముల వయస్సు నిండిన వారికి 10 శాతం అదనపు పెన్షన్ మంజూరు చేస్తూ ప్రభుత్వ జి.ఒ.నెం. 06/12.1.2019 ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎ.పి.ప్రభుత్వ పెన్ షనర్స్ అసోసియేషన్ చోడవరం శాఖ బుధవారం ఓ ప్రకటనలో తెలియజేసింది. ఈ నెల 12వ తేదీన అమలు చేస్తూ, జనవరి నెల పెన్షన్‌తో కలిపి ట్రెజరీవారు చెల్లిస్తారని సంఘ అధ్యక్ష, కార్యదర్సులు పెచ్చెట్టి వెంకునాయుడు, ఈ.సీతారామ్మూర్తి తెలియజేశారు. పెన్షన్ చెల్లింపుల్లో ఇబ్బందులు ఉన్నవారు సంప్రదించవచ్చునని తెలిపారు.

## తప్పిన పెనుప్రమాదం

ఎస్.రాయవరం : మండలంలో పెనుగొల్లు సమీపంలో జాతీయ రహదారిపై పెనుప్రమాదం తప్పింది. పోలీస్ పెట్రోలింగ్ వాహనం రోడ్డు పక్కన భోజనం కోసం ఆపడం జరిగింది. అదే సమయంలో విశాఖపట్నం నుండి కాకినాడ వైపు వెళ్తున్న మీనీ వాహనం ఒక్కసారిగా ఆగి ఉన్న పోలీస్ వాహనంను ఢీ కొట్టింది. దీంతో పోలీస్ వాహనం ముందు ఉన్న కాలువలో దూసుకు పోయింది. ఢీ కొట్టిన బియ్యం లోడ్ తో వెళ్తున్న మినీ వాహనం రోడ్డుపై బోల్తా పడింది. ప్రమాద సమయంలో పోలీస్ వాహనంలో ఎఎస్ఐ ఎ.వి.రమణ వాహనంలో ఉన్నారు. అయితే ప్రమాదం జరిగిన ఎటువంటి గాయాలు అవకుండా సురక్షితంగా బయట పడడంతో ప్రమాదం తప్పింది. మినీ వాహనం డ్రైవరుకు స్వల్ప గాయం అయింది. సంఘటన తెలుసుకున్న స్థానిక ఎస్ఐ కె.కుమార్ స్వామి, ట్రాఫిక్ ఎస్ఐ సూర్యనారాయణ సంఘటన స్థలంకు చేరుకుని జరిగిన ప్రమాదంపై ఆరా తీశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కుమార్‌స్వామి తెలిపారు.

## రేషన్ డీలర్ల సంఘం ఎన్నిక

ఎస్.రాయవరం : మండల రేషన్ డీలర్ల సంఘం ఎన్నికల జరిగింది. ధర్మవరం గ్రామంలో మండలంలో వున్న రేషన్ డీలర్లు సమావేశం నిర్వహించారు. అదే సమయంలో డీలర్ల సంఘం ఎన్నిక నిర్వహించాలని కొందరు కోరడంతో అక్కడికి వచ్చిన డీలర్ల అభిప్రాయం సేకరించారు. దీంతో పాతవారిని కొనసాగించాలని నిర్ణయించారు. దీంతో మరల మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పోల్నాటి అప్పారావు, కార్యదర్శిగా అన్నం నూకరాజు కొనసాగుతున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, బత్తుల కన్నా, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

చీడికాడ : రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి తెలుగుదేశం పెద్ద పీట వేసిందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. చీడికాడ తీర్థ మహోత్సవం సందర్భంగా చీడికాడలో మహిళలకు ఆయన తన సొంత నిధులతో సమకూర్చిన చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు బాగుపడాలంటే మహిళలల్లో చైతన్యం రావాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల సహకారం అవసర మన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతీ ఆడపడుచు తెలుగుదేశం నాయకు లకు దీవిస్తూ ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో జలాశయ కమిటీ ఛైర్మన్ గండి ముసలినాయుడు, పేరపు కొండబాబు, సన్యాసినాయుడులతో పాటు ఎంపీపీ కళావతి, కోతల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అపారిశుద్ధ్యంగా చీడికాడ మహిళల ఆందోళన

చీడికాడ : మండల కేంద్రంలో రోజురోజుకు అపారిశుధ్యం పెరిగిపోతుందని గ్రామానికి చెందిన కిల్లి మంగ, పెనగంటి వెంకటలక్ష్మి, కిల్లి మణితో పాటు మరో ఏడుగురు మహిళలు స్థానిక విలేకర్లకు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. చీడికాడ పాత ఎమ్మార్వో ఆఫీసు వద్ద డ్రైనేజీలు పూర్తిస్థాయిలో నిర్మించక పోవడంతో మురుగునీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లు తుందన్నారు. దానికి తోడు పరిసర ప్రాంతాల మహిళలు డ్రైనేజీ లోనే ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, చెత్తా చెదారం వేయడం వల్ల మురుగు నీరు నిలిచిపోయి దోమలు విజృంభిస్తున్నాయని, దీనిపై పంచాయితీ పాలక వర్గాన్ని ఎన్నిమార్లు తెలిపినప్పటికి సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరారు.



**29వ వార్డులో కొబ్బరితోట మరియు రామకృష్ణ వీధిలో సేవదల్ అధ్యక్షుడు అబ్బిరెడ్డి సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో నవరత్నాలు కడపత్రాలు ఇంటింటికి పంచారు ఈ కార్యక్రమములో ముఖ్య అతిదిగా దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ పి.వి రమణమూర్తి పాల్గొన్నారు మరియ వార్డ్ ప్రెసిడెంట్ తోట పద్మావతి, సత్తి రాజు, లండ రమణ, ఎల్లారావు, గోవింద్, రాములమ్మ , జ్యోతి, నాగమణి, ఆశా, సూర్య, దేవి, అలుపన కనకరెడ్డి, పచ్చరపల్లి రాము, యాసిన్ బాబా తదితరులు పాల్గొన్నారు.**

## మహాత్ముని బోధనలు ఆచరణీయం

### జిల్లా అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు



విజయనగరం : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో బుధవారం అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు మాట్లా డుతూ - హింసాత్మక సంఘటనలు వలన జరిగే అనర్ధాలను హింసకు పాల్పడే వారికి వివరించి, వారు చేసిన తప్పును తెలుసుకొనే విధంగా చేయడమే గాంధీ అహింసా విధానమన్నారు. నేటి సమాజంలో నేర ప్రవృత్తి ప్రజలలో పెరగడానికి ప్రధాన కారణం మద్యం సేవించడమేనని అభిప్రాయ పడ్డారు.. స్వాతంత్రం రాక పూర్వమే గ్రామ స్వరాజ్యం ద్వారా దేశ పాలన సాగించినట్లయితే దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించగలమని మహాత్ముడు చెప్పారు.. హింసా విధానంతో పొందే ఫలితాలు అశాశ్వతమైనవని, శాంతియుత మార్గంలో ప్రజలలో వచ్చే మార్పులు, వాటి ఫలితాలు శాశ్వతమైనవని మహాత్ముడు ఉద్భోదించారన్నారు.

అనంతరం, మహాత్ముని విగ్రహానికి అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు పూలమాలలు వేయగా,పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని, మహాత్మునికి ఘనంగా నివాళు-లు అర్పించి, మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌బ్రాంచ్ సిఐలు వై.వి.శేషు, జి.రామకృష్ణ,ఆర్ఐలు రామకృష్ణ గురునాధరావు, శంకరరావు, శ్రీహరిరావు, డిపిఓ సిద్ధార్ధ్ మండల్, ఆఫీసు సూపరింటెండెంటులు శ్రీనివాసరావు, గోపీనాధ్, జగదీశ్వరరావు పిఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



**68 ,67 ,66 వార్డ్ ఆటో డ్రైవర్లు మరియు వార్డ్ నాయకులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో ఆటోలకు జీవితకాలం పన్నును తొలగించినందుకు సిఎం నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే గణబాబు కృతజ్ఞతతో ఆటో డ్రైవర్ అందరూ ఆటోలతో ర్యాలీగా తిరిగి ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సత్తిరాజు, కానక కుమార్, విజయ అప్పారావు మరియు అధికసంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.**

## అప్పన్నకి బంగారు సాలిగ్రామల మాల బహుకరణ



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరస్వామి (శ్రీ సింహాద్రిఅప్పన్న)కి తిరుపతి పాంత్రానికి చెందిన వి నటరాజ్ రెడ్డి స్వామివారికి బంగారంతో చేయబడిన సాలిగ్రామముల మాల 77 .800 గ్రాములు (సాలిగ్రాముములుతో కలిపి )సుమారు లక్షరూపాయల విలువచేసే మాలను బుధవారంనాడు కుటుంబసమేతంగా స్వామికి సమర్పించారు. ఈ హారాన్ని సింహగిరిపై అలయ అధికారులను కలిసి వారికి అందజేశారు అదికారులు వారికి స్వామివారి దర్శనం అనంతరం స్వామివారి తీర్ధప్రసాదములు అందజేశారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించు కోవాలి



యలమంచిలి : అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మర్రిబంద మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో దేశం కోసం ప్రాణాలర్పించిన అమరులైన స్వాతంత్రోద్యమ నాయకుల చిత్ర పటాలకు క్రొవ్వోతులతో ఘనంగా ప్రధానోపాధ్యాయుడు కూరపాటి వినోద్‌కుమార్ పాఠశాల నిర్వహణ కమిటి ఛైర్మన్ అధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం. మాట్లాడుతూ దేశభక్తే ప్రధానంగా దేశం కోసం ప్రాణాలర్పించిన నాటి తరం నాయకులను నేటి తరాలకు పరి చయం చేసి వారి త్యాగాలను పిల్లలకు చెప్పినప్పుడే పిల్లల్లో దేశభక్తి పెంపొందు తుందన్నారు. అంతేకాక మన దేశ చరిత్రను తెలుసుకునే వీలుం టుందని తెలిపారు. ఆ ఉద్దేశ్యంతోనే మన ప్రభుత్వం ఏటా జనవరి 30న గాంధీ వర్ధంతి సందర్భంగా అమర వీరుల సంస్యరణ దినోత్సవాన్ని నిర్వహిస్తుం దని అన్నారు. ఈ విధంగానైన అమరులైన స్వాతంత్రద్యమ నాయకులను స్మరించు కునే వీలుంటుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ కన్నూరి పాత్రుడు, సభ్యులు నర్సింగరావు, శ్రీనివాస రావు, ఎర్రన, మేరాభిలతో పాటు విద్యార్ధులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరం

మధురవాడ : శివశక్తి నగర్ లో హజరత్ ముక్తియార్ ఆలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారువైద్య శిబిరానికి వచ్చిన రోగులందరికీ బిపి, షుగర్, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, హజరత్ ముక్తియార్ ఆలీ చారిటబుల్ ఫస్ట్ నుంచి ట్రస్ట్ నుంచి డాక్టర్ రామారావు, స్టాఫ్ నర్స్ భవాని సేవలందించారు, ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ మా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధురవాడ పరిసర ప్రాంతాల వాసులకు మరియు ఆనందపురం వరకు నివసిస్తున్న పేద ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందే వీలుగా ఉచితంగా అంబులెన్సు ఇస్తు న్నామని అంబులెన్స్ సేవలను అందరూ వినియోగించుకోవాలని ఉచితంగా ట్యాంకరు ద్వారా నీటిని అంది స్తున్నామని అందరూ సద్వినియోగం చేసు కోవాలని అంబులెన్స్ నీటి సౌకర్యం కొరకు 9502029933, 9505039933 తెలియజేశారు.

# విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం

### కలుషిత వాతావరణంతో అనేక రోగాలు
### రోగులకు తగిన మందుల పంపిణీ
### వైద్య శిబిరం ప్రారంభించిన శ్రీభరత్



అక్కయ్యపాలెం: ఎమ్.పి.ఎమ్. ట్రస్టు మరియు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిభిరంను 32వ వార్డు అక్కయ్యపాలెంలో ఉచిత వైద్య శిబిరాన్ని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న గ్రామ పెద్దలను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులుకు ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. అక్కయ్యపాలెంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానికులలో ఆధిక శాతం కంటి సమస్యలు, వినికిడి, మోకాళ్ళు నొప్పి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా బుధవారం 200 మందికి దంత పరీక్షలు, 2,500 మందికి కంటి వైద్య పరీక్షలు, 230 మందికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు బొడ్డేటి మోహనరావు, అత్తిలి శంకరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 8న 4 జీడి తోటలు వేలం : డీఎఫ్ఓ

నర్సీపట్నం: : నర్సీపట్నం అటవీ రేంజ్ పరిధిలో గల 4జిబి తోటలను ఫిబ్రవరి 8వ తేదీన వేలం వేస్తున్నట్లు డివిజనల్ ఫారెస్ట్ అధికారి డాక్టర్ జి శేఖర్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తిగల వారు పాటలో పాల్గొనాలని ఆయన కోరారు. రేంజ్ కార్యాలయం లో ఈ వేలం పాట నిర్వహిస్తున్నామని అని తెలిపారు

HOUSE FOR SALE
విశాఖపట్నం
అల్లిపురంలో
గ్రౌండ్‌ఫ్లోర్ 13 లక్షలు,
1వ ఫ్లోర్ 12 లక్షలు
2వ ఫ్లోర్ 11 లక్షలు
మొత్తం కలిపి కూడా
అమ్మబడును.
బ్యాంకులోను
సదుపాయం కలదు.
సెల్ నెం : 9849655666

# వైకాపా తోనే డ్వాక్రా మహిళల అభివృద్ధి



మద్దిలపాలెం :రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు భద్రత, అభివృద్ధి జరగాలంటే వైకాపాతోనే సాధ్య మౌతుందని డ్వాక్రా మహిళల విభాగం అధ్య క్షురాలు విజయ శారదా రెడ్డి తెలియజేసారు. బుధవారం నగర పార్టీ కార్యక్రమంలో డ్వాక్రా మహిళల సమావేశం జరిగినది.

ఈ కార్యక్రమంలో పార్టీ డ్వాక్రా మహిళల విభాగం అధ్యక్షురాలు విజయ శారదా రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చిన తర్వాత డ్వాక్రా మహిళలకు అన్నివిధాల మోసం చేస్తున్నారని విమర్శించారు. మహిళలకు డ్వాక్రా రుమమాఫీ చేయకుండా కల్లబొల్లి మాటలతో కాలం గడుపు తున్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇప్పుడు కొత్త పథకాలు చేపట్ట డానికి సిద్ధమైనరని ఆరోపించారు. మహిళలకు పూర్తి భద్రత, సంక్షేమం జగన్‌అన్నతోనే సాధ్య మౌతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త వరుదు కళ్యాణి , అన్ని విభాగాల మహిళలు పాల్గున్నారు.

## 6 నుంచి రాజరాజేశ్వరి స్వామి కల్యాణ మహెూత్సవాలు

యానాం: రాజరాజేశ్వరి సహిత శ్రీరాజరాజేశ్వర స్వామి కల్యాణ మహెూత్సవాలు ఫిబ్రవరి 6 నుండి 24 వరకు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ కాపుగంటి ఉమాశంకర్ తెలిపారు. పెండ్లి కుమారిని ఉత్సవంలో భాగంగా స్వామి వారు 6, 7 తేదీలలో పుష్పకవాహనం, 8న మ యూర వాహనం, 9న పుష్పకవాహనం, 10న హరిని వాహనం, 11న సింహవాహనం, 12న హంస వాహనం, 13న పుష్పకవాహనం, 14న అశ్వవాహనంపై ఊరేగుతారన్నారు. 15న నంది వాహనం, రాత్రి 9 గంటలకు ధ్వజరోహణ, 16న రాజామన్యం కనకయ్యా జమిందారి వారిచే స్వామి కల్యాణం నిర్వహిస్తారన్నారు.

యానాం ప్రజల తరుఫున పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి క్రిష్ణారావు, ఉదయలక్ష్మీ దంపతులు హాజరై ముత్యాల తలంబ్రాలు, సువర్ణ మంగళ సూత్రాలు సమర్పిస్తారని పుదుచ్చేరి ప్రభుత్వం తరుపున పరిపాలనాధికారి దవులూరి సుబ్రమ ణ్యే శ్వరరావు, మంగళ గౌరి దంపతులు స్వామి వారికి పట్టు పీతాంబరాలు, సువర్ణ యజ్ఞోపవేతం సమర్పిస్తారన్నారు. 20 నుండి 24 వరకు పుష్పకయాగాలు నిర్వహిస్తారన్నారు.

# అవంతీలో ఘనంగా జాబ్ మేళా

భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య శిక్షణా అభివృద్ధి సంస్థ మరియు అవంతి విద్యాసంస్థల సయుక్తంగా తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలలో బుదవారం నిర్వహిం చిన మెగా జాబ్ మేళాకు అనేక జిల్లాల నుంచి వేల సంఖ్యలో యువత పాల్గొన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిదిగా విశాఖపట్నం డిప్యూటి కమిషనర్ అఫ్ పోలీస్ ఎం రవీంద్రనాథ్ బాబు, అవంతీ విద్యాసంస్థల చైర్మన్ మరియు అనకా పల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావులు జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితంగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం అనేక నూతన పరిశ్రమలు నెలకొల్పి ఇలాంటి ప్రాంగణ ఎంపికలు ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కలిపిస్తుంది అని తెలిపారు. శత శాతం శ్రమించి ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలి అని తెలియజేశారు. కళాశాల చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుమారు లక్షా నలబై వేలమంది నిరుద్యోగులకు ఉపాది కలిపించిందని అనేక అంతర్జాతీయ బారీ పరిశ్రమలు రాష్టంలో నెల కొల్పి స్థానిక ప్రజలకు ఉపాది కలిపిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విశాఖపట్నం డెవల ప్మెంట్ కమిషనర్ జీ.సీతారామ రెడ్డి,పరిశ్రమల డైరెక్టర్ జీ.ఎం శ్రీదర్, కళాశాల జనరల్ సెక్రట రీ డాక్టర్ ఎం.ప్రియాంక, వైస్ ప్రిసిడెంట్ ఎం.నంధీ ష్, మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రావణ్ కుమార్, ప్రిన్సిపాల్ గణేష్, డైరెక్టర్స్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్, వి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భీమిలిలో జాతిపిత మహాత్మగాంధీకి మహానివాళి



భీమునిపట్నం: భీమిలి జోనల్ కార్యాల యంలో మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి జోనల్ కమీషనర్ పి.దుర్గా ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జాతిపిత మహాత్మా గాంధీ 72 వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ ఆధ్వర్యంలో భీమిలి సముద్ర తీరంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నూకాంబికా ట్రస్ట్ బోర్డు చైర్మన్ కాసరపు.నాగరాజు మాట్లాడుతూ మహాత్మాగాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం డివిజన్ కమిటీ ప్రచార కార్యదర్శి ఊళ్ళ దుర్గారావు, ఆదర్శ హిందీ ప్రేమి మండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు, నాయకులు మట్టా దాసు,గూడుపు రాజు, రాజగిరి రమణ, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ, భీమిలీ నియోజకవర్గ నాయకులు అలివర్ రాయి ఆధ్వర్యంలో భీమి లీ ఎమ్.డి.ఓ.కార్యాలయం లో ఉన్న స్వతంత్ర సమర యోధుడు జాతిపితా మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బీచ్ రోడ్ లైట్ హౌస్ దగ్గిరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ ఉన్న విగ్రహాలకు కూడా పులామాల వేసి నివాళులర్పించారు. ఇందులో జనసేన సేవాదల్ సభ్యులు గోవింద్ బాలు,రాజు,శేఖర్ రెడ్డి, మహారాజు. మరియు

మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే వై.యస్.ఆర్.సి.పి. యూత్ అధ్యక్షులు భింగి.హరికిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా బీచ్ వద్ద వున్న గాంధీ విగ్రహం కు పూలమాలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఆర్.ప్రభాకర్ నాయుడు ,ఎమ్. శ్రీను,కిలిమి. సంతోష్ రెడ్డి, వీరబాబు, సుధాకర్, మణికంత, తదితరులు పాల్గొన్నారు.

# 11న జిప్‌మేర్ వైద్య బృందం రాక

యానాం: యానాంలో రోగులకు వైద్య సేవలు అందించేందుకు జిప్‌మేర్ నుంచి ఫిబ్రవరి 11నుండి వైద్య నిపుణల బృందం రానున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు.

ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. యానాంలో జిప్‌మేర్ కన్సిల్టింగ్ యూనిట్‌ను నిర్మించే విష యమై ఆ సంస్థ డైరెక్టర్ రాకేష్ అగర్వాలతో చర్చించినట్లు తెలిపారు. ఈ కేంద్ర నిర్మాణానికి గాను జరిపిన భూ పరీక్ష నివేదిక ఆశాజనకంగా లేకపోవడంతో తదుపరి కార్యాచరణంపై సంభం దిత అధికారులతో ఆయన చర్చలు జరిపారు. దీనిపై ఫ్రిబ్రవరి 4వ తేదీన ఇంజనీరింగు అధి కారులతో చర్చించి తుదినిర్ణయం తీసుకుంటా మన్నారు. ఈ సమావేశంలో పుదుచ్చేరి ఆరోగ్య శాఖ డైరెక్టర్ కె.వి. రామన్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

యానాం: శారదా విజ్ఞానికేతన్ ఎయిడెడ్ పాఠశాల కరస్పాడెంట్‌గా పనిచేసి దివంగతుడైన సీనియర్ ఉపాధ్యాయుడు చింతా సుభ్రమణ్యం శాస్త్రి జ్ఞాపాకార్థం శాస్త్రి అవార్డుపేరిట 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించేందుకు గాను ఆయన కుమారులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణమూర్తి, కుమార్తె చింతా సుబ్బలక్ష్మీలు రూ. 5 లక్షలు పాఠశాలకు అందచేశారు. గత ఏడాది 10వ తరగతిలో 10 పాయింట్లు సాధించిన విద్యార్థిని తమిరి మాణ్యక్రిష్ణకు రూ. 5 వేలు, 9.8 గ్రేడు సాధించిన టి. లావణ్య, సిహెచ్. లక్ష్మీప్రసన్నలకు రూ. 4 వేలు, 3 వేలు నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీసభ్యులు ఎస్. ఉమాశంకర్, కె. శ్రీనివాసు, ప్రధానోపాధ్యాయుడు చిక్కాల వెంకటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు చింతా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సాధికార సర్వేలో నమోదు తప్పనిసరి

తాళ్లరేవు: ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించాలంటే అర్హు లందరూ విధిగా సాధికార సర్వేలో వివరాలు నమోదుచేసుకోవాలని తహశిల్దారు లోధా జోసఫ్ అన్నారు. మండలంలోని విఆర్ఓ కార్యాలయ్యాల వద్ద నిర్వహించే నమోదు క్రియను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో 82వేల 799 మంది జనాభ ఉన్నారని వారిలో 70,837 మంది సర్వేలో నమోదుచేసుకున్నారు. ఆయా గ్రామాలలోని విఆర్‌వో కార్యాలయాలవద్ద చేపట్టిన సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కుష్టువ్యాధి నివారణ కార్యక్రమం

కాట్రేనికోన : జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కాట్రేనికోన మండలం లో బుధవారం గ్రామ పంచాయతీ పరిధిలోని కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమం జరిగింది. అనంతరం గురువారం నుండి మండల పరిధిలోని పదహారు గ్రామ పంచాయతీల పరిధిలోని సర్వే చేసి అనుమానిత కేసులను నిర్ధారణ చేసి వారిని పరీక్షించేందుకు పంపిస్తామని వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య సేవలు




భీమునిపట్నం: స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (భీమిలి) ఆధ్వర్యంలో గౌతమి నేత్రాలయం వారిచే ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించారు స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న స్టేట్ గవర్నమెంట్ అసోసియేషన్ బిల్డింగ్ నందు నిర్వహించిన. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది కంటిపరీక్షలు చేయించు కున్నారు. కాగా వీరిలో 6గురికి సర్జరీ చేయించుకోవాలనీ వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జి.అప్పలనర్సయ్య, సెక్రటరీ ఎం.ఆనందరావు, ట్రెజరర్ పి.భీమారావు, గౌతమి నేత్రా లయం వైద్యసిబ్బంది దుర్గా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మగాంధీ వర్ధంతి సందర్బంగా మౌన పాదయాత్ర

భీమునిపట్నం: స్థానిక సాగర్ అసోసియేషన్ అఫ్ వాకర్స్ భీమునిపట్నం వారి ఆద్వర్యంలో మహాత్మగాంధీ వర్ధంతి సందర్బం గా భీమిలి బీచ్ వద్ద వున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అక్కడ నుంచి బయలుదేరి గంటస్తంభం వరకూ మౌన పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్, సాగర్ అసోసియేషన్ అఫ్ వాకర్స్ సభ్యులు అడ్వకేట్ కోటా మల్లిఖార్జునరావు, అవనాపు. అప్పలనాయుడు మాస్టర్, సూర్యనారాయణ మాస్టర్ ,అడ్వకేట్ పార్వతీశం, చాగంటి సుబ్బారావు, బాబూరావు, ఎం.సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

### భవిత దివ్యాంగులుకు స్వచ్ఛభారత్ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగాఎమ్ ఇ ఒ హజరు**



పరవాడ: భవితసెంటర్ పరవాడలో బుదవారము జాతీయ పరిశుభ్రత సందర్భంగా దివ్యాంగులు వారి తల్లిదండ్రులు పాల్గోన్నారు. స్వచ్ఛ్ భారత్‌లో భాగంగా దివ్యాంగులు విద్యార్థులుచే నిర్వహించారు. అనంతరము చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలిపోందిన విద్యార్దులుకు మండల విద్యాశాఖాదికారి సునీత హజరై అమె చేతులు మీదగా బహుమతి ప్రదానము జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రదానోపాద్యాయులు నాగేశ్వరావు, అమ్మిరాజు, టీచర్సు తథితర్లు పాల్గోన్నారు.

### కరాటే పోటీల్లో బెత్తనీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ

కాట్రేనికోన : తునిలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కాట్రేని కోన మండలం ఉప్పూడి గ్రామంలో బెత్తనీ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చి బహుమతులను అందుకున్నారు. అనంతరం ఇటీవల తునిలో జరిగిన కరాటే పోటీల్లో సీనియర్స్, జూనియర్స్ విభాగంలో బెత్తనీ పాఠశాల విద్యార్థులు 3వ తరగతి నుండి 8వ తరగతి కి చెందిన విద్యార్థులు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో నిలిచినట్లు బెత్తనీ స్కూల్ ప్రిన్సిపాల్ దీనాజాన్ తెలియజేశారు. వీరిని సిస్టర్ నిర్మల కరాటే మాస్టర్ రారాజు రామకృష్ణ, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



*మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరిన్చుకోని నగర వైయేస్సార్ కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాజ్యసభ సభ్యులు విజయసాయి రేడ్డి, నగర పార్టీ అద్యక్షులు మళ్ల విజయ ప్రసాద్, తదితర నాయుకులు*

## చంద్రబాబుపై విమర్శలు చేస్తే ఊరుకోము నూకరాజు



భీమునిపట్నం : భీమిలి డివిజన్ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యం లో పార్టీ కార్యాలయం బుధవారం భీమిలి డివిజన్ టి.డి.పి అద్యక్షులు గంటా నూకరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నోసంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందు తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా అవసారాన్ని బట్టి కొత్త కొత్త పథకాలు పెట్టి సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉన్నదని అన్నారు. రాష్టంలో ఉన్న 96లక్షల మంది డ్వాక్రా ఆడపడుచులకు చంద్రబాబు నాయు డు ఒక్కొక్కరికి పదివేలు మరియు స్మార్ట్ ఫోన్ లు ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయిం చడంపై రాష్టంలో ఉండే ప్రతీ ఒక్కరూ హర్షం వ్యక్తం చేసారని. ఇలాంటి నిర్ణయాన్ని వైసిపి నాయకులు డొంకతిరుగుడు ప్రకటనలు ద్వారా ఏవేవో మాట్లాడటం, హాస్యాస్పదం అని అన్నారు. వాళ్ళు చెప్పినది రాయడానికి ఒక పేపర్ ఉంద ని అసత్య ప్రచారాలు ద్వారా డ్వాక్రా వారికి ఇచ్చేది అప్పుగా అని లేనిపోని మాటలు చెప్తున్నారని, ఇవేవీ నమ్మొద్దని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని చెప్పారు. అసెంబ్లీకి, పార్లమెంటు సమావేశాలకు వెళ్లకుండా రాష్ట్ర పరువుతీసే విధంగా నరేంద్రమోడికి ఊడిగం చేస్తున్న వీరా చంద్రబాబు నాయుడు కోసం మాట్లాడేది అని గంటా నూకరాజు హెచ్చరిం చారు.

కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ గిడు తూరి శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి ఊళ్ళ దుర్గారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు సంకురుబోతు. జోగారావు, మట్టా దాసు, పైడిపల్లి నర్సింగరావు, వాడమొదలు రమేష్, వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు .

## దేవస్థానం ఉద్యోగసంఘం అధ్యక్షునిగా తులా రాముడు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానం ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆదక్షునిగా ఆలయ పి.ఆర్.ఓ తులా రాముడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సాయంత్రం రత్నగిరిపై గల వాయువ్య కళ్యాణమండపంలో దేవస్థానం ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇప్పటివరకు ఉన్న కార్యవర్గాన్ని రద్దుచేసి నూతన కార్యవర్గాన్ని ఉద్యోగులు ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా అనకాపల్లి ప్రసాద్, కోశాధికారిగా ఓలేటి జగన్నాధం, ఉపాధ్యక్షులుగా కోళ్ల రవిబాబు, గంటా విష్ణు, యనమల అప్పారావు తదితరులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎంపికైన తులా రాముడు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని, ముఖ్యంగా దిగువస్థాయి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానన్నారు. నూతన అధ్యక్షుడైన రాముడును పలువురు ఉద్యోగులు అభినందించి పూలమాలలతో సత్కరించారు. కాగా సంఘ సలహదారులుగా సి.హెచ్. రామ్మోహనరావు, ఎం.కె.టి.ఎన్.వి. ప్రసాద్, బి.సత్య.శ్రీనివాస్, తలుపులయ్య తదితరులు వ్యవహరించనున్నారు.

# కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన సదస్సు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక పంచాయతీ ఆఫీసు నందు కుష్టు వ్యాధి నివారణపై అవగాహన సద స్సు జరిగింది. ఈ సందర్భం గా ప్రతి చేయడం జరిగినది అనంతరం గ్రామంలో కుష్టి వ్యాధి నివారణ ర్యాలీ జరిగిన ది. ఈ కార్యక్రమంలో శంఖ వరం ఎంఆర్‌ఓ సుజాత వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాజాలాచిట్టిబాబు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఎఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు పంచాయతీ సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బాపూజీ వర్ధంతి ...



చోడవరం : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్బంగా బుధవారం కొత్తూరు జంక్షన్‌లో గల గాంధీ విగ్రహానికి జనసేన నాయకుడు పి.వి.ఎస్.ఎన్.రాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్యాగ్రహ దీక్షలతో స్వాతంత్ర్యం సాధించిన మహానాయకుడు, బాపూజీకి భరత జాతి రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకుడు నానాజీ, శేఖరు, నాని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ సర్వేపేరుతో
# అయోమయం సృష్టిస్తే ఊరుకోం
### వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్



విశాఖపట్నం : సోషల్ మీడియా బృందం హల్చల్ సర్వే పేరుతో వైకాపా అభిమానుల ఓట్లు తొలగించాలని చూస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి. పలు ప్రాంతాల్లో పల్స్ సర్వే పేరుతో సోషల్ మీడియా బృందం హల్ చల్ చేస్తూ స్థానికులను ఆందోళనకు గురి చేస్తున్నారు. ఈ కోవలో పశ్చిమ నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 41వ వార్డు భవాని గార్డెన్స్, సిద్దార్ధనగర్ పలు ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కొందరు వ్యక్తులు హల్చల్ చేస్తుండగా స్థానికులు పట్టుకొని కంచరపాలెం పోలీసులకు అప్పగించారు. సోషల్ మీడియా పేరుతో సర్వే చేస్తున్న కొంత మంది వ్యక్తులను స్థానికులు అడ్డుకుని పోలీసులకు పట్టించారు. సోషల్ పోస్టు ప్రొఫెషనల్ సర్వీసు పేరుతో వారి వద్ద గుర్తింపు కార్డులున్నాయి. ప్రజా వాయిస్ అనే సంస్థ పేరుతో సర్వే అన్న ఒక ప్రొఫార్మాలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీ టీసీలు, మాజీ ఎంపీపీలు, న్యాయవాదులు, కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా ప్రతినిధులు, గ్రామాల్లో నివాసముండే ప్రభుత్వ ఉపాధ్యాయులు, టీడీపీ, వైఎస్సార్ సీపీ నాయకులు, జన సేన నాయకుల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. ఈ మేరకు వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్ హుటాహుటిన స్థానిక కంచరపాలెం పోలీస్ స్టేషన్‌కు చేరుకొని సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ, దొంగ సర్వేల పేరుతో టిడిపి నాయకులు అక్రమంగా పలు ప్రాంతాల నుంచి వచ్చి ఓట్లను తొలగిస్తున్నారని ఇది చాలా బాధాకరమని ఆవేదన ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారం వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్కారుకి వ్యతిరేకంగా సమాధానాలు చెప్పేవారి ఓట్లను తొలగించాలంటూ తమకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయన్నారు. ఈ తరహాలో అధికార పార్టీ ఓట్ల గల్లంతు కార్యక్రమాలు చేపడితే చర్యలు తప్పవని మళ్ల విజయప్రసాద్ పేర్కొన్నారు.

ఈ మేరకు కంచరపాలెం పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 3 టాబ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్ సీఐ భవానీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్.ఐ సూర్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ ముర్రు నానాజీ గొర్లె అప్పల స్వామి నాయుడు దొడ్డి సతీష్ తదితరులు ఉన్నారు.

# మహాత్ముడు సేవలు మరువలేనివి
### గాంధీజికి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పలువురు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాజ్యసభ సభ్యులు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తో పాటు విశాఖ నగర వై కా పా అధ్యక్షులు మళ్ళ విజయ ప్రసాద్, మాడుగుల నియోజకవర్గం శాసన సభ్యులు బూడి ముత్యాల నాయుడు , అనకాపల్లి పార్లమెంట్ జిల్లా వై కా పా అధ్యక్షులు గుడివాడ అమర్ నాధ్ ,విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త . సత్యనారాయణ , రాష్ట్ర కార్యదర్శి, సనపల. చంద్రమౌళి ,రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య.ప్రసాద్ రెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన.గౌరి, రాష్ట్ర, పార్లమెంట్,సిటీ, సీనియర్ నాయకులు,వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దయెత్తున పాల్గొన్నారు.

## రేపటి నుంచే
# ఇంటర్ ప్రాక్టికల్స్

భీమునిపట్నం: స్థానిక ప్రభుత్వం జూనియర్ కాలేజీ లో రేపటి నుంచి ఇంటర్ మొదటి రెండవ సంవత్సరాల విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరిక్షలు మొదలు అవుతాయని కాలేజ ప్రిన్సిపాల్ పి.ఉమారాణి తెలియజేసారు. ఈ పరిక్షలు ఫిబ్రవరి ఒకటి నుంచి పదిహేడు వరకూ ఉదయం తొమ్మిది నుంచి పన్నెండు వరకూ, మద్యాహ్నం రెండు న్నర నుండి సాయంత్రం ఐదు న్నర వరకూ జరుగుతాయని అన్నారు

## భవిత కేంద్రంలో జాతీయ పరిశుభ్రత దినోత్సవం



భీమునిపట్నం: స్థానిక భవిత కేంద్రం లో ఎం ఇ ఓ కె ఎ బాలమణి ఆద్వర్యంలో స్వచ్ఛబారత్ కార్యక్రమం నిర్వహించారు, దివ్యంగుల చేత స్వచ్ఛబారత్ పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారికీ డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.దివ్యంగులు వారి తల్లిదండ్రుల తో మానవహారం మరియు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలోభవిత కేంద్రం ఉపాద్యాయులు ఐ ఇ ఆర్ టి లు కేజియ కుమారి,ఎస్.ఎస్.ఎస్.కుమారి ,సి.ఆర్ పి లు తఃదితరులు పాల్గొన్నారు.

## కుర్చీలో కూర్చొనే బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి

పనాజీ: అనారోగ్యంతో బాధపడుతోన్న గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ బుధవారం శాసన సభలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. క్యాప్ ధరించి, కుర్చీలో కూర్చొనే బడ్జెట్ ప్రసంగం ఇచ్చారు. ఆ సమయంలో ఆయన గొంతు బలహీనంగా వినిపించింది. ముక్కుకు ట్యూబ్ కూడా అమర్చే ఉంది. ఆయనకు తోడుగా పక్కన అసిస్టెంట్లు కనిపించారు. నా చివరి శ్వాస వరకు గోవాకు సేవలు అందిస్తా అని ఆయన ఈ రోజు శాసన సభలో వెల్లడించారు. ఆర్థిక మంత్రిగా కూడా కొనసాగుతున్న పారికర్ గత కొంతకాలంగా క్లోమ గ్రంథి క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటున్నారు. 63 ఏళ్ల పారికర్ గత డిసెంబరు నుంచి అప్పుడప్పుడు బయట కనిపిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన్ను ముఖ్యమంత్రిగా కొనసాగించడంపై భాజపా మీద కాంగ్రెస్ తీవ్రంగా విరుచుకుపడుతోంది.


మంగళవారం గోవా పర్యటన సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ..మనోహర్ పారికర్‌ను కలిశారు. ఆయనతో కొద్దిసేపు సమావేశమయ్యారు. రఫేల్ ఒప్పందం విషయంలో రాహుల్ సోమవారం పారికర్‌పై విమర్శలు గుప్పించారు.


ఆ మరుసటి రోజే వీరి భేటీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పారికర్ అనారోగ్యం గురించి తెలుసుకునేందుకే రాహుల్ ఆయన్ను కలిసినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.



*బొబ్బిలిలోని 28వ వార్డుకు చెందిన పిల్లా రాజు కు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిది నుండి 25000 రూపాయలు మరియు యడ్ల అప్పారావు కు 45000 రూపాయలు వైద్య ఖర్చులు నిమిత్తం మంజూరు అయ్యిన చెక్ లను బేబినాయన నాయన గారు నేడు అందజేయడం జరిగింది.*

## టాలీవుడ్‌లోకి ది గ్రేట్ ఖలీ
## జయంత్ సి పరాన్జీ దర్శకత్వంలో నటిస్తున్నారు







ప్రముఖ భారత రెజ్లర్ దలీప్ సింగ్ రాణా( ది గ్రేట్ ఖలీ) టాలీవుడ్‌లోకి అడుగుపెట్ట బోతున్నారు. ప్రముఖ దర్శకుడు జయంత్ సి పరాన్జీ దర్శకత్వంలో వస్తున్న చిత్రంలో రాణా రెజ్లర్ పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు నరేంద్ర అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ చిత్రబృందం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. నీలేశ్ టైటిల్ పాత్రలో నటిస్తున్నారు. మిస్టర్ మజ్ను చిత్రంలో నటించిన బ్రెజిలియన్ మోడల్, నటి ఇసబెల్ లీత్ ఇందులో కథానాయికగా నటిస్తున్నారు. రామ్ సంపత్ సంగీతం అందిస్తున్నారు. రెగ్యులర్ షుటింగ్ ప్రారంభమై నట్లు చిత్రవర్గాలు సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించాయి. ఖలీ ఎన్నో కమర్షియల్ ప్రకటనల్లో కనిపించారు2017లో డబ్ల్యూడబ్ల్యూఈలో నాలుగో అత్యంత పొడవైన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక జయంత్ సి పరాన్జీ.. ప్రేమించుకుందాం రా, ఈశ్వర్, శంకర్ దాదా ఎంబీబీఎస్ వంటి చిత్రాలను తెరకెక్కించి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. చాలా కాలం తర్వాత ఆయన నరేంద్ర చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.

## హ్యూమన్‌రైట్ జిల్లా చైర్మన్‌గా భాస్కరరావు



అనకాపల్లి : ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ అసోసియేషన్ ఏపి చైర్మన్ కాండ్రేగుల నూకరాజు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధుల సమావేశం విశాఖపట్నం ఎన్ఏడి జంక్షన్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి ప్రాంతానికి చెందిన మారిశెట్టి భాస్కరరావుకు ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ విశాఖజిల్లా వర్కింగ్ చైర్మన్‌గా నియమించి గుర్తింపు పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో కుమార్, అప్పారావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రజలకు ప్రతీ వ్యవస్థపై , చట్టాలపై పూర్తి హక్కులు ఉన్నాయని, వాటిని పూర్తిగా అవగాహన చేసుకుంటే సొసైటీలో ప్రశ్నించే తత్వం ఏర్పడుతుందని, జిల్లా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా అవగాహన, పరిష్కారం కొరకై మమ్ములను సంప్రదించాలని తెలియజేశారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో
# గాంధీకి ఘన నివాళి



అనకాపల్లి : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాలను బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం సూచన మేరకు పార్టీ నాయకులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ కుష్టు వ్యాది నివారణ కోసం గాంధీజీ ఎంతో శ్రమించేవారని, అందుకే ప్రభుత్వం కూడా ఆయన వర్ధంతిని కుష్టు వ్యాది నివారణ దినోత్సవంగా ప్రకటించిందని చెప్పారు. సమాజంలో కుష్టు వ్యాది చాలా వరకు తగ్గిందని, పూర్తిగా నిర్మూలించే వరకూ ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, గల్లా వినోద్, మళ్ల రాజా, దాడి పరదేశినాయుడు, పండు తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి సాయి దుర్గా గణపతి ఆలయ వార్షికోత్సవాలు

విశాఖపట్నం : స్వర్గీయ దారకొండ అప్పారావు నర్సయమ్మ దంపతులు స్థాపించిన వారి సంస్మరణార్థం పున: నిర్మించిన వెంకటేశ్వర మెట్ట పై వేంచేసియున్న శ్రీ సాయిదుర్గ గణపతి ఆలయం పంచమ వార్షికోత్సవాలను ఫిబ్రవరి 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు 3 రోజులపాటు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు అత్యంత వైభవంగా ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహించదలచినాము. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మావిడూరి గణేష్ శాస్త్రి సారథ్యంలో మూలవిరాట్‌లకు పంచామృతాభిషేకములు, శ్రీ చక్రార్చన, మండపా వాహనము, సమస్త నామము, అర్చ నలు, మూలమంత్ర హోమములు, పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్పములు, పల్లకీ సేవ, తిరువీధి మహోత్సవము, భజనలు, మహిళలచే కుంకుమార్చనలు, 5వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు నారాయణ సేవ, శ్రీ లలితా సహస్రనామ, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణములు ప్రత్యేక పూజలు నిర్వహించబడును. కావున భక్త మహాశయులు యావన్మంది పూజాది కార్యక్రమాలలో పాల్గొని మూలవిరాట్‌లను దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించి పై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుచున్నాము.

# 50 వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి 50 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న రైతులు పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు చేస్తున్న అన్యాయానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. న్యాయం జరిగే వరకూ సీతారాం ఆధ్వర్యంలో తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, గల్లా వినోద్, మళ్ల రాజా, పాము పైడిరాజు, రాజనాల శ్రీకాంత్, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, బోర రాజు, ఉరుకూటి బాబూరావు, ఉరుకూటి సింహాద్రి పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్‌సీపీ ప్రచార రథం ప్రారంభం

## కార్లు, బైక్‌లు, పాదయాత్రలతో భారీ ర్యాలీ

### ర్యాలీ ప్రారంభించిన వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి





విశాఖ సిటీ : విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో బుధవారం ఉదయం విశాఖ ఉత్తర నియోజకవర్గ ప్రచార రథాన్ని కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ప్రారంభించారు.

అనంతరం కార్లు, బైక్, ర్యాలీ పార్టీ కార్యాలయం నుండి తాటిచెట్ల పాలెం, ఆంజనేయ స్వామి గుడి వరకు సాగింది. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, విశాఖ నగర అధ్యక్షుడు మళ్ళ విజయ ప్రసాద్, ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు , అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు గుడివాడ అమర్ నాథ్, విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి, రాష్ట్ర అధికార ప్రతినిధి, కొయ్య ప్రసాద్ రెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, రాష్ట్ర పార్లమెంట్, సిటీ సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దయెత్తున పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో

# జాతిపితకు ఘన నివాళులు

### దేశ స్వాతంత్ర్యం కోసం అశువులుబాసిన గాంధీ జాతిపిత

### విశాఖ జాయింట్ కలెక్టర్-2 డా. సిరి



విశాఖపట్నం: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్-2 డా.సిరి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెసి-2 మాట్లాడుతూ అక్టోబరు 2, 1869 పోరుబందర్‌లో ఒక సామాన్య కుటుంబంలో మహాత్మాగాంధీ జన్మించారన్నారు. అప్పటి ఆచారం ప్రకారం 13 ఏళ్ల వయస్సులోనే కస్తూరిభాయితో వివాహం జరిగిందన్నారు. 19 సంవత్సరాల వయస్సులో న్యాయ శాస్త్ర విద్య నభ్యసించుటకై ఇంగ్లాండ్ వెళ్లారన్నారు.

గాంధీజీ తెల్లజాతి వాడు కానందున దక్షిణాఫ్రికాలో మొదటి తరగతి రైలు పెట్టినుంచి గెంటి వేయబడడం, హోటళ్లలోనికి రానివ్వకుండా జాతి వివక్షను చూపించారన్నారు. వాటిని ఎదుర్కొని పోరాడే ప్రతిమను నేర్చుకున్నారన్నారు.

1894లో భారతీయుల ఓటు హక్కును కాలరాచే బిల్లును ఆయన తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. భారతీయులకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించడానికి మొదలు పెట్టిన సత్యాగ్రహం కొనసాగించారన్నారు. 1948 జనవరి 30వ తేదిన డిల్లీలోని ప్రార్ధనా సమావేశానికి వెళుతుండగా నాథూరామ్ గాడ్సే జరిపిన కాల్పులకు బలి అయ్యారన్నారు.

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన ఎంతో మంది మహానుభావులలో గాంధీజీ అందరి మనసులలో జాతిపితగా నిలిచి పోయారన్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది రెండు నిముషాలు మౌనం పాటించారు.

**విశాఖ ఉత్తర నియోజకవర్గ జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ అధ్వర్యంలో మహాత్మా గాంధీజీ 70వ వర్ధంతి సందర్భంగా స్థానిక 38వ వార్డు స్కేటింగ్ పార్కులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వనిత వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ జె.ఉమ, సెక్రటరీ మాధవి, జయ, ప్రభ, జ్యోత్స్న, గాయత్రి, వాకర్స్ క్లబ్ ఎలెక్ట్ గవర్నర్ అర్జునరావు, వెంకట్రావు, మురళి, కాజా సత్య నారాయణ, గోపి కల్యాణ్, విఠల్, వి. రంగారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.**



## విశాఖ రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నెం. 8పై రైల్ డిజిటల్ మ్యూజియం ప్రారంభం

విశాఖ రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నెం. 8లో ప్రయాణీకులు సేదతీరేందుకు రిఫ్రెషింగ్ లాంజ్ మరియు ప్లాట్ ఫాం నెం. 1లో రైల్ డిజిటల్ మ్యూజియంను ప్రారంభించారు. విశాఖ గౌరవ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు వీటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎఎస్‌వి రామనన్, విశాఖ రిఫైనరీ సీజీఎం ఇన్‌ఛార్జి వి. రతన్ రాజ్, ఎన్. రాజారావు, జె.హెచ్ ముల్లా, ఎం. కాళి, ముదస్సర్ తదితరులు పాల్గొన్నారు.




# సరికొత్త బాలెనోను ఆవిష్కరించిన వరుణ్ నెక్సా




విశాఖపట్నం: మారుతి అధీకృత డీలర్ వరుణ్ మారుతి, సిరిపురం నెక్సా షోరూంలో సరికొత్త బాలెనోను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం దివాకర్ మరియు వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ చేతుల మీదుగా సరికొత్త బాలెనోను ఆవిష్కరించారు.

సరికొత్త బాలెనో 1.2 లీటర్ పెట్రోల్, 1.3 లీటర్ డీజిల్ వేరియంట్లలో లభిస్తుంది. పెట్రోల్ వేరియంట్ మాన్యువల్ ఎక్స్‌షోరూం ధర రూ. 5.54 లక్షల నుండి రూ. 7.55 లక్షల వరకూ లభిస్తుండగా, ఆటోమేటిక్ వెర్షన్ రూ. 7.63 లక్షల నుండి 7.55 లక్షల వరకు లభిస్తోంది. ఇక డీజిల్ వెర్షన్ మాన్యువల్ ఎక్స్‌షోరూం ధర రూ. 6.69 లక్షల నుండి 8.70 లక్షలుగా ఉంది. మరింత పొడవైన కొత్త స్పోర్టీ ఫ్రంట్ గ్రిల్, 16 అంగుళాల అల్లాయ్ వీల్స్, కొత్త ఇన్ఫోటైన్‌మెంట్ వ్యవస్థ, రియర్ పార్కింగ్ కెమెరాలు, లైవ్ ట్రాఫిక్ నావిగేషన్, వాహన సమాచారం, స్క్రీన్ అలర్ట్‌లు మరింత మెరుగైన డ్రైవింగ్ అనుభూతిని ఇస్తాయి.

ఈ కార్యక్రమంలో మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్, టెరిటరీ సేల్స్ మేనేజర్ నెక్సా అమన్ మల్హోత్రా, వరుణ్ నెక్సా బిజినెస్ హెడ్ శ్రీకాంత్, వరుణ్ సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

### *కోడికత్తి కేసు ఫిబ్రవరి 12కు వాయిదా*


విజయవాడ: జగన్ కోడికత్తి కేసుపై విచారణను ఏపీ హైకోర్టు ఫిబ్రవరి 12కు వాయిదా వేసింది.

ఎన్ఐఏ విచారణపై గతంలోనే రాష్ట్రప్రభుత్వం సిట్ ఫైల్ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రానికి హైకోర్టు సూచించింది.

దీంతో బుధవారం ఎన్ఐఏ కౌంటర్ దాఖలు చేసింది. గడువు కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరడంతో న్యాయస్థానం ఈ మేరకు వాయిదా వేసింది.

జగన్‌పై కోడికత్తి దాడి కేసు బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఏ మెటీరియల్ ఆధారంగా ఎన్ఐఏ విచారణకు అంగీకరించిందో తెలపాలని గతంలో హైకోర్టు ఆదేశించడంతో.. కేంద్రం తరపు న్యాయవాది పూర్తి వివరాలతో కోర్టుకు హాజరయ్యారు.

అయితే కౌంటర్ దాఖలు చేసేందుకు సిట్ తరపు లాయర్ వారం రోజుల సమయం కోరారు. దీంతో హైకోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 12కు వాయిదా వేసింది.



ఘనంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలి

# ప్రమాణ స్వీకారం

### హాజరైన అభిమానులు, కార్యకర్తలు

*విజయవాడ: ప్రమాణ స్వీకారానికి హాజరైన అరకు అధ్యక్షురాలు.. విజయవాడలో ఆంధ్రా రత్న భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పేడాడ రమణి కుమారి ప్రమాణ స్వీకారంలో అరకులోయ నియోజక వర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పాచిపెంట శాంతకుమారి పాల్గొని అధ్యక్షురాలికి అభినందనలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో గంపరాయి సూరయ్య, ధనలక్ష్మి, రామకృష్ణ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.*





Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com